302499

"బాణం" మార్కు కర్పూరం బిళ్లలు మరియు
"రెయిన్ బో" "RAINBOW" అతి సువాసన గలఅగరుబత్తి
లనే ఎల్లప్పుడు వాడండి.
Manufactured by:-
ANUPAMA INDUSTRIES,
12-14 Kazi Sayed St., Bombay 9

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 344

టెక్స్‌మో మోటార్లు & పంపులు
Phone: 2347
Grams: Texmotor
TEXMO
ఒక సంవత్సరము గ్యారంటీ
టెక్స్‌మో ఇండస్ట్రీస్, పార్కు రోడ్, విజయవాడ-1

విజయవాడ, మంగళవారం 22-3-1966 THE ANDHRA PATRIKA MORNING *** 6 పుటలు : 10 పైసలు

పంజాబ్ రాష్ట్రపునర్విభజనకు సూత్రప్రాయంగా ప్రభుత్వ ఆమోదం

పార్లమెంటరీ సంఘ సిఫార్సులపై కేంద్ర నిర్ణయం: లోక్‌సభలో నందా ప్రకటన

హరియానా, విశాలహిమాచల్ రాష్ట్రాల హద్దులు నిపుణుల సహాయంతో పరిష్కారం

న్యూఢిల్లీ, మార్చి 21

పంజాబ్ రాష్ట్రాన్ని భాషా ప్రాతిపదికపై విభజించటానికి కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించినట్లు నేడు లోక్‌సభలో దేశ వ్యవహారాల మంత్రి శ్రీ నందా ప్రకటించారు.

పార్లమెంటరీ సంఘం తమ నివేదికలో సూచించిన ప్రకారం భాషా ప్రాతిపదికపై కొత్తగా ఏర్పడే పంజాబు, హరియానా, విశాలహిమాచల్ రాష్ట్రాల సరిహద్దులను నిపుణుల సహాయంతో నిర్ణయించాలని గూడ కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించినట్లు శ్రీ నందా పేర్కొన్నారు

మైనారిటీవర్గాలు, భాషావర్గాల న్యాయ సమ్మతమైన హక్కులను పూర్తిగా రక్షణ కల్పించబడుతుందనిగూడ ఆయన ప్రకటించారు.

నిరాహారదీక్ష విరమించాలని శ్రీ యజ్ఞదత్ శర్మ చేసిన నిర్ణయంపై శ్రీ నందా హర్షం తెలిబుచ్చారు.

ఇటీవల అల్లరులలో మృతులైన కుటుంబాలకు ప్రభుత్వం తరపున, తమతరపున శ్రీ నందా ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

నేడు కేంద్రమంత్రివర్గం ఈ విషయమై తీసుకున్న నిర్ణయాలను శ్రీ నందా పార్లమెంటు రెండు సభలలోను ప్రకటించారు.

ఈ నిర్ణయాన్ని సాధ్యమైనంత త్వరలో అమలుచేయాలని కేంద్రం వాంఛిస్తున్నట్లు శ్రీ నందా అన్నారు.

ప్రతిపక్షాల వాకౌట్

భాషా ప్రాతిపదికపై ఏర్పడే పంజాబు రాష్ట్రంతోబాటు హరియానా రాష్ట్రం విశాల హిమాచల్ ప్రదేశ్‌రాష్ట్రం ఏర్పడుతుందా అని తాము అడిగిన దానికి దేశ వ్యవహారాలమంత్రి వివరణ ఇవ్వనందుకు నిరసనగా ప్రతిపక్షాల సభ్యులు లోక్‌సభనుండి బయటకు వెళ్లిపోయారు.

ప్రస్తుతానికి తాను ఎటువంటి వివరణ ఇచ్చేస్థితిలో లేనని శ్రీ నందా చెబుతూ, అదీగాక ప్రభుత్వం తమంత తాము ఒక ప్రకటన చేసినపుడు నిబంధనావళి ప్రకారం ప్రశ్నలు అడగరాదని అన్నారు.

యజ్ఞదత్ శర్మ దీక్ష విరమణ

న్యూఢిల్లీ, మార్చి 21: పంజాబ్ జన సంఘ నాయకుడు శ్రీ యజ్ఞదత్‌శర్మ నేటి రాత్రి 7—30 గంటలకు తమ నిరాహారదీక్ష విరమిస్తారు.

పంజాబీ సుబా ఏర్పాటుకు వ్యతిరేకంగా శ్రీ శర్మ 13 రోజులుగా నిరాహారదీక్ష జరుపుతున్నారు.

పంజాసదీబా ఏర్పాటుపై దేశీయాంగ మంత్రి శ్రీ నందా లోక్ సభలో ప్రకటన చేశారు.

శ్రీ యజ్ఞదత్‌శర్మ తమ నిరాహారదీక్ష విరమించనున్నారని అమృత్‌సర్‌నుంచి వర్తమానం అందిన పిమ్మట శ్రీ నందా ప్రధాని ఇందిరాగాంధీతో సమాలోచనలు జరిపారు.

లోక్ సభ సభాపతి శ్రీ హుకుం సింగ్‌కు కూడా ఆయన కల్పనుకొన్నారు.

కేంద్ర మంత్రి వర్గం నేడు సమావేశమై పంజాబ్ రాష్ట్ర విభజనకు సంబంధించిన సమస్యనును చర్చించినట్లు తెలుస్తున్నది.

గత రెండు రోజులుగా పంజాబ్ జన సంఘం, ఏకతా సమితి ఆర్య సమాజ్, అకాలీదళ ప్రతినిధులతో జరిపిన చర్చలను శ్రీ నందా మంత్రి వర్గ సభ్యులకు వివరించినట్లు తెలుస్తున్నది.

ఛాంగ్‌కై షేక్ ఎన్నిక

తైపే, మార్చి 21: డెబ్బైతొమ్మిది సంవత్సరాల ఛాంగ్‌కై షేక్ చైనా (నేషనలిస్టు)కు తిరిగిఎన్నికైనారు

కొత్తగూడెంలో 200 మెగావాట్లు విద్యుదుత్పత్తికి రాష్ట్రప్రభుత్వ కృషి

4 యూనిట్లు స్థాపించాలని కేంద్రాన్ని కోరినట్లు ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 21

రామగుండంవద్ద డాక్టర్ తేజ నెలకొల్పుతాన్న 62 మెగావాట్ల యూనిట్‌కు సంబంధించిన పనిని ప్రారంభించడంలో ఆలస్యం జరుగుతున్నందున, నిర్ణీత కార్యక్రమం ప్రకారం రాష్ట్రంలో విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు కొత్తగూడెంలో 50 మెగావాట్ల యూనిట్లు నాలుగింటిని నెలకొల్పాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి నేడు శాసనసభలో వెల్లడించారు.

ఈ ప్రతిపాదనలు ఇప్పుడు ప్రణాళికా సంఘం పరిశీలనలో ఉన్నాయనీ వీటి అమోదం కోసం వేచియున్నామనీ కూడా ఆయన చెప్పారు.

ఈ విషయంలో సభ్యులు ప్రశ్నలవర్షం కురిపించారు. వీటికి ముఖ్యమంత్రి సమాధానమిస్తూ రామగుండం థర్మల్‌కేంద్రం స్థాపనపని ప్రారంభంలో ఆలస్యం కావడానికి ప్రభుత్వంకాని,విద్యుచ్ఛక్తిబోర్డుకాని బాధ్యులు కాదన్నారు. బుణానికి సంబంధించిన ఉత్తరాన్ని జపాన్‌ప్రభుత్వంనుంచి డాక్టర్ తేజ తీసుకురావడంలో విఫలయ్యారనీ, ఆలస్యానికిదే కారణమనీ కూడా చెప్పారు.

భారత్, పాకిస్తాన్ సంఘర్షణ సమయంలో ప్రభుత్వం వారి అనుమతిని కోరారనీ యీ విషయమై జవాబు యింకా రాలేదనీ చెప్పారు.

డాక్టర్ తేజకు, బోర్డుకుమధ్య కుదిరిన ఒప్పందం, బుణానికి సంబంధించి జపాన్ ప్రభుత్వంనుంచి హామీ పత్రాన్ని శ్రీ తేజ తెచ్చిన తర్వాతనే అమలులోనికి వస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు.

జపాన్ ప్రభుత్వం పూర్తిగా తన బుణాన్ని నిలిపివేసిందనీ ఈ నిర్ణయాన్ని ఆ ప్రభుత్వం మార్చుకోవచ్చునన్న సూచనలు యిప్పుడు కనిపిస్తున్నాయనీ, అందువల్ల యిప్పుడు డాక్టర్ తేజ థర్మల్ కేంద్రాన్ని నెలకొల్పేందుకు మరి కొంత వ్యవధిని యిచ్చి చూడాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నదనీ ముఖ్యమంత్రి తెలిపారు.

ఈ కేంద్రాన్ని నెలకొల్పడంలో తగిన సహాయాన్ని డా. తేజ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందా అని శ్రీ ఎం. రంగోపాలరెడ్డి అ. గారు.

ఈ పథకానికి రు 16 కోట్ల ఖర్చుకాగలదని, అంత ధన సహాయాన్ని చేకూర్చేశక్తి ప్రభుత్వానికి లేదనీ ముఖ్యమంత్రి సమాధానం యిచ్చారు.

డాక్టర్ తేజతో ఒప్పందం లాభదాయకమైనదనీ, అందువల్ల రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా వీలయినంతవరకు యీ కేంద్రాన్ని నెలకొల్పేటట్లు చూడాలనీ ఆయన అన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: రామగుండం కేంద్రం పని ప్రారంభించడంలోని ఆలస్యానికి బాధ్యత తమది కాదని పత్రికల వారితో మాట్లాడుతూ డాక్టర్ తేజ చెప్పారు. ఆలస్యానికి నిజంగా బాధ్యత ఎవరిది?

ముఖ్యమంత్రి: ఒప్పందంలో పేర్కొన్న ప్రకారం బుణానికి సంబంధించిన లేఖను జపాన్ ప్రభుత్వం నుంచి తేవడంలో డాక్టర్ తేజ విఫలయ్యారు.

డాక్టర్ తేజ, విద్యుత్ బోర్డుల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం రు. 10 లక్షల మేరకు విదేశీమారక ద్రవ్యానికి సంబంధించి స్టేట్‌బ్యాంకునుంచి రూపాయల విభాగంలో రు. 610.20 లక్షలకు సమానమైన ఒక షెడ్యూల్డ్ బ్యాంకునుంచి బోర్డు బ్యాంకు గ్యారంటీలు యిస్తవనుకుంటున్నారు. విదేశీమారక ద్రవ్యానికి సంబంధించిన గ్యారంటీలో ఎన్నైదు వార్షిక ప్రీమియంకోట్లను స్టేట్‌బ్యాంకు లయిస్తానని యిస్తుంది. అమెరికా రూపాయిలాభాగానికి సంబంధించిన బ్యాంకు గ్యారంటీ అన్నర లక్షలు [illegible] తేజ తెలియజేశారు, ఇదంతా సూత్రప్రాయంగా చర్చలు జరిపారని ధోరణి [illegible] నిష్పక్షం తీసికొంటాం.

రాష్ట్రంలో పట్టణాల అభివృద్ధికి 1.20 కోట్లు

4వ ప్రణాళికలో కేటాయింపు: శాసనసభలో మంత్రి వెంచు రామానాయుడు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్ మార్చి 21

కొన్ని ముఖ్య రంగాలలో పట్టణాల అభివృద్ధికి పథకాలు రూపొందించేందుకు పురపాలక సంఘాలకు [illegible] కలిగించేందుకై, నాలుగవ ప్రణాళికలో కోటి యిరవై లక్షలు కేటాయించటం జరిగిందని, పురపాలక శాఖామంత్రి శ్రీ ఎన్. వెంచు రామానాయుడు నేడు రాష్ట్ర శాసనసభలో చెప్పారు.

మొదటిమూడు ప్రణాళికలలోనూ పట్టణాల అభివృద్ధికి అంతగా శ్రద్ధవహించ లేదని ఆయన అన్నారు.

పురపాలక సంఘాలకు (6.84 కోట్లు) అటవీశాఖ (2.44 కోట్లు), అడవులపై పెట్టుబడి ఖర్చు (3 లక్షలు) లకుసంబంధించిన పద్దులు ప్రతిపాదిస్తూ రాష్ట్ర న్యాయ సంఘం పట్టణ పల్లెప్రాంతాల అభివృద్ధికి గాను రూపొందించిన సమగ్ర బిల్లు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని మంత్రి చెప్పారు. నవీనమైన పట్టణాభివృద్ధి పథకాలు, బృహత్ పథకాలు పట్టణాభివృద్ధి ట్రస్టులు చేపట్టటానికి ఈ బిల్లులో ఏర్పాటు జరిగిందన్నారు.

45 పట్టణాభివృద్ధి పథకాలు, వివిధ దశలలో అమలు జరుగుతున్నవని శ్రీ వెంచు రామానాయుడు చెప్పారు. ఈ కార్యక్రమాలను త్వరితం చేయటానికి ప్రభుత్వం బుణాలు యిచ్చినదన్నారు. వెనుకబడ్డ అభివృద్ధిచెందవలసిన ప్రాంతాలలో టవున్‌ప్లానింగ్ సంబంధించిన 158 నివేదికలైన పథకాలను పురపాలక సంఘాలు రూపొందిస్తున్నవనీ ఆయన అన్నారు.

విజయవాడ, గుంటూరు, విశాఖపట్టణం, హైదరాబాద్, సికింద్రాబాదు పట్టణాల అభివృద్ధికిగాను, టవున్ ప్లానింగ్ శాఖ రూపొందించిన తాత్కాలిక పథకాలను, ఆయా పట్టణాల పురపాలక సంఘాలు పరిశీలిస్తున్నవని శ్రీ వెంచు రామానాయుడు చెప్పారు.

ప్రాంతీయంగా బృహత్‌పథకాలు కల్పన చేసే కార్యక్రమాన్ని పునరుద్ధరించి జంటనగరాల పరిసర ప్రాంతాలలోనే గుంటూరు, విశాఖపట్టణాలలోని ఉపశాఖలను సమన్వయ పరిచేందుకు ఒకటి, మొత్తంమీద యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని, మంత్రి చెప్పారు.

గుంటూరులోని శాఖ, విజయవాడ, తెనాలి, గుంటూరుల పరిసరాల అభివృద్ధి కార్యక్రమం చేపట్టగా, విశాఖపట్టణం శాఖ అ. కా పల్లి, భీమునిపట్టణం మొదలైన ప్రాంతాల పరిసరాల అభివృద్ధిని చేపట్టినదని శ్రీ వెంచు రామానాయుడు అన్నారు. బృహత్ ప్రణాళిక రచించేందుకు, పరంగల్‌లో ఒక ఉపశాఖను నెలకొల్పటం జరిగిందని కూడా ఆయన చెప్పారు.

మచిలీపట్నం, ఏలూరు, కాకినాడ, రాజమండ్రి పట్టణాలలో, ప్రాథమిక సర్వే వివరాల సేకరణకుగాను ప్రయోగాత్మక సర్వేశాఖలను ఇటీవల ఏర్పాటు చేయటం జరిగిందనీ ఆ శాఖలు తమ పనిని చేపట్టినవనీ ఆయన అన్నారు.

కొత్తగూడెంలో కూడా ఒక శాఖను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించబడిందని 1966—67 లో రాష్ట్రంలో లక్షకుపైగా జనాభావున్న పట్టణాలలో అభివృద్ధి పథకాలను చేపట్టవలెనని కూడా ప్రతిపాదించబడిందని మంత్రి చెప్పారు.

గ్రామీణ గృహనిర్మాణ పథకం అమలుకుగాను ఎన్నిక చేసిన 440 గ్రామాలలోను 431 గ్రామాలకు టవున్‌ప్లానింగ్‌శాఖ బృహత్ ప్రణాళికలను రూపొందించినదని ఆయన అన్నారు.

కోహిమాలో సైన్యానికి హెచ్చరిక

కోహిమా, మార్చి 21: అజ్ఞాత నాగ విద్రోహులు రేపు ఇక్కడ 'రిపబ్లిక్ దినోత్సవాన్ని' జరపడానికి సంకల్పించిన దృష్ట్యా [illegible] సైన్యాన్ని అప్రమత్తంలో వుంచారు.

ముందు జాగ్రత్తకోసం ఈ చర్యను తీసుకోవడం జరిగిందని సైనికవర్గాలవారు తెలిపారు. నగరంలో మాత్రంఉద్రిక్తత గా వుంది.

నాగావిద్రోహులు కనుక ప్రాంతీయస్వతంత్రంగా ఉన్నవారు జరుపుకోవడానికి అనుమతించగలమని పౌరపరిపాలనాధికారులు అజ్ఞాతనాగనాయకులకు చెప్పినట్లు తెలిసింది. కాని నాగ నాయకులు ఇంతవరకు సమాధానం పంపలేదు. సమాధానంకోసం అధికారులు ఎదురు చూస్తున్నారు. అజ్ఞాత నాగ విద్రోహులు తమ 'సొంత ప్రభుత్వం' ప్రధాన కార్యాలయాన్ని ఇక్కడకు నైఋతిదూరంలో వున్న చిన్న కొండపై ఏర్పాటు చేసుకొన్నారు.

తాష్కెంట్ ఒప్పందం: పాక్ వ్యతిరేక ప్రచారం

న్యూఢిల్లీ, మార్చి 21: తాష్కెంట్ ఒప్పందంపట్ల పాకిస్తాన్ రాయబారు చూపుతున్న ఉపేక్ష గురించి భారతదేశం ఆశ్చర్యం వ్యక్తం చేస్తే ఆసక్తి, ప్రమేయం ఉన్న వర్గాల సూచనప్రాయంగా తెలియజేస్తున్నట్లు నే ఇక్కడ తెలియవచ్చింది.

పాకిస్తాన్‌లో భారత్‌పై దుష్ప్రచారాన్ని ప్రారంభించడంలో ఆదేశానికితాష్కెంట్ ఒప్పందాన్ని ఉల్లంఘించాలనే కోరికయే ముఖ్యమవుతుందా? అని ఇక్కడివర్గాలవారు భావిస్తున్నారు.

ముఖ్యంగా పాక్ విదేశాంగమంత్రి మున్నగు వారు తాష్కెంట్ ఉత్సాహాన్ని, తత్వాన్ని రూపుమాపుచేసే యత్నంలోనే ఉన్నారని ఇక్కడి అధికారవర్గాలు ఆశ్చర్యపోతున్నాయి.

—:o:—

కొత్త పన్నులు లేకుండా మహారాష్ట్ర బడ్జెటు

బొంబాయి, మార్చి 21: 1966—67 సంవత్సరానికి 0.53 కోట్ల రూపాయల నామమాత్రపు మిగులుతో నేడు మహారాష్ట్ర శాసనసభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

ఆర్థికమంత్రి శ్రీ ఎస్.కె. వాంకడే తమ బడ్జెట్ ప్రతిపాదనలో కొత్తగా పన్నులేవీ విధించలేదు. బడ్జెట్‌లో రెవిన్యూ ఆదాయం 263.60 కోట్ల రూపాయలుగాను, ఖర్చు 263.07 కోట్ల రూపాయలుగాను పేర్కొన్నారు.

కేంద్ర ఉద్యోగులతో సమంగా కరవుభత్యం

శాసనసభలో ముఖ్యమంత్రి సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 21

కేంద్ర ఉద్యోగులతో సమానంగా కరవు భత్యాన్ని పెంచాలన్న ఎస్ జి ఓల కోర్కెను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి చెప్పారు.

శ్రీ డి. దశరథరామయ్య ప్రభృతులు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, ఎస్.జి. ఓ. ల, అధ్యాపకుల జీతాలకు సంబంధించిన విషయాన్ని పరిశీలించడానికి ఏర్పాటు అయిన ఏక సభ్య సంఘం 1966 జూన్ నాటికి నివేదికను సమర్పించవలసిఉన్నదనీ, యీ సంఘం యిదివరలో తాత్కాలిక నివేదికను సమర్పించగా ప్రభుత్వం దానిని అంగీకరించి అమలు జరిపిందనీ చెప్పారు.

శ్రీ వావిలాల: వేతన పరిశీలక సంఘం నివేదిక ఏ దశలో ఉంది? తమ బభుత్వాన్ని కేంద్ర ఉద్యోగులతో సమానంగా పెంచడానికి అడనంగా రు 5 కోట్లు మాత్రం చాలునని ఎస్. జి. ఓ. లు అంటున్నారు. ప్రభుత్వం యిందుకు రు. 6.5 కోట్లు కావాలంటోంది.

ముఖ్యమంత్రి: ఈ విషయాలన్నిటినీ మేము ఆలోచిస్తున్నాం.

శ్రీ విశ్వేశ్వరరావు: ఆలోచిస్తామని ముఖ్యమంత్రి ఎల్లప్పుడూ అంటుంటారు. శాసన సభ నిరవధికంగా వాయిదా పడేలోగా యీ విషయమై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని హామీ యిస్తారా?

ముఖ్యమంత్రి: నీలం [illegible] నిష్పక్షం తీసికొంటాం.

సమ్మె చేస్తున్న ఎయిర్ ఇండియా సిబ్బందిపై చర్య

రాజ్యసభలో శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 21:

సమ్మె చేస్తున్న ఎయిర్ ఇండియా నావిగేటర్లు తమ దర్యాప్తు విచారాన్ని వ్యక్తంచేసి. ముప్పుందు మంచిగా ప్రవర్తించ గలమని హామీని యివ్వనిపక్షంలో వారి కొర్కెలకు ప్రభుత్వం ఏ మాత్రం లొంగదని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు రాజ్యసభలో ప్రకటించారు.

సమ్మె చేస్తున్న సిబ్బందిని తాత్కాలికంగా ఉద్యోగాలనుంచి తొలగిస్తూ ఎయిర్ ఇండియా సంస్థ లభికారులు నేటి సాయంకాలం ఉత్తరువులను జారీ చేయనున్నారని, అక్రమ పద్ధతులలో సమ్మె చేస్తున్న నావిగేటర్లపై క్రమ శిక్షణ చర్యను తీసుకొన్నరని ఆయన తెలిపారు.

ఎయిర్ ఇండియా విమానాల రాకపోకలను రద్దు చేయడం వల్ల, రెండు వైమానిక సంస్థలలో క్రమశిక్షణ రాహిత్యం పెచ్చు పెరగడంవల్ల సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రెండు సంస్థల నిర్వహణ గురించి సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని, వాటి రెండింటిని విలీనం చేయాలని ఒక సభ్యుడు కోరారు.

అలాంటి బృహత్తర సమస్యను పరిశీలించడానికి ఇది సమయం కాదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. రెండు సంస్థలలోను క్రమ శిక్షణ రాహిత్యానికి స్వస్తి చెప్పాలని ప్రయాణికుల భద్రతను రెండు సంస్థల ప్రతిష్ఠను పరిరక్షించ వలసి ఉందని ఆయన చెప్పారు.

ఆ తర్వాతనే ముందేమి చర్య తీసుకొనవలసింది పరిశీలించవలసి ఉందని ఆయన అన్నారు.

శ్రీ జి. మురహరి, శ్రీ జి. కె. గుజ్రాల్‌లు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ పని చేసే తీరును గురించి పరిశీలించాలని గాని, రెండు సంస్థలను విలీనం చేయాలని గాని తానిప్పుడు వాంఛించడం లేదని, ప్రస్తుతపు సమ్మె పూర్తిగా ఎయిర్ ఇండియాకు సంబంధించినదేనని తెలిపారు.

శ్రీ జి. పెంగాల్ అడిగిన ప్రశ్నకు ఆయన జవాబిస్తూ, జాతీయ పారిశ్రామిక న్యాయస్థానం తీర్పు ప్రకారం ఫ్లయిట్ ఇంజినీర్ల వేతనాలు రూ. 400 పెరుగుతాయని, కనుక తమ వేతనాలలో ఆ విధంగా పెంపుదల సంభ

(మిగతా 3 వ పేజీలో)

ఆంధ్రపత్రిక 'ఉగాది' ప్రత్యేక సంచిక
23-3-66 న ఉగాది సందర్భంగా ఆంధ్రపత్రిక ప్రత్యేక సంచికగా వెలువడుతుంది
10 పేజీలు ... 15 పైసలు
మేనేజరు, ఆంధ్రపత్రిక

అమెరికానుండి వచ్చిన వ్యవసాయ కుటుంబాల బాలబాలికలు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని మార్చి 18 వ తేదీన కలుసుకొన్నారు. అంతర్జాతీయ వ్యవసాయ యువతీయువకుల రాకపోకల కార్యక్రమం క్రింద అమెరికానుండి వచ్చిన 8 మంది బాలురు, 8 మంది బాలికలు భారత్‌లో పర్యటిస్తున్నారు.

బ్రిటన్ చే తిరిగి సైనిక సామాగ్రుల సప్లయి

లోక్‌సభలో మంత్రి శ్రీ థామస్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 21:

భారత్‌కు సైనిక సామగ్రులసరఫరాపై నిషేధాన్ని తొలగించినట్లుగా బ్రిటిష్ ప్రభుత్వం తెలియజేసిందని రక్షణ సామగ్రుల ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ ఎ. యమ్. థామస్ నేడు లోక్ సభలో ప్రకటించారు.

రొక్కం చెల్లించి కొనుగోలు సరుకు తీసుకొనే పద్ధతిలో ఆయుధేతర సామగ్రుల సరఫరాను పునః ప్రారంభించటానికి బ్రిటిష్ ప్రభుత్వం సంసిద్ధతను తెలిపిందని ఆయన వివరించారు.

శ్రీ మధూలిమాయే మరి 23 మంది సభ్యుల ప్రశ్నలకు సమాధానంగా శ్రీ థామస్ పై విధంగా అన్నారు:

భారత సైనిక సామగ్రుల సరఫరాపై నిషేధాన్ని పశ్చిమ రాజ్యాలు తొలగించాయా లేదా అనీ, యుద్ధ సామగ్రుల సరఫరాకు శ్రీలంకలు ఇవ్వటం బ్రిటన్ ప్రారంభించిందా అనీ వారు ప్రశ్నించారు.

దేశ శ్రేయస్సు దృష్ట్యా రెండవ ప్రశ్నకు సమాధానమివ్వజాలనని మంత్రి అన్నారు.

ఆయుధ సరఫరాల పునరుద్ధరణ గురించి ఆయా రాజ్యాలతో తరచుగా చర్చిస్తూనే వచ్చామనీ ఈ విషయం భారతకు అత్యంత ప్రధానమైనదనీ, అయితే దానికి రాజకీయ చిక్కులు అవరోధాలున్నాయనీ వాటిని మనం మన్నించాలనీ శ్రీ థామస్ అన్నారు.

దురాక్రమణదారుని దాడికి గురి అయిన దేశాన్ని ఒకటిగా పరిగణించారనీ, ప్రజాస్వామ్య రక్షణకై సహాయంగా పంపిన ఆయుధాలను పాకిస్తాన్ ప్రపంచంలో కెల్లా ఎపాత్తర ప్రజాస్వామ్య దేశానికి వ్యతిరేకంగా వినియోగించిందనీ, ఆయుధాలను పరిరక్షణ చేసే దేశాలకు తిరిగి పంపేశారనీ శ్రీ మధూలిమాయే ప్రశ్నించారు.

సభ్యుని అభిప్రాయంలో దేశం యావత్తు ఏకీభవిస్తున్నదని, ఆ విషయాన్ని ఆయా రాజ్యాల దృష్టికి తీసుకు రావటం జరిగిందని మంత్రి వివరించారు.

—:o:—

బృహత్తర రోదసీ ప్రయోగానికి రష్యా పూనుకొన్న సూచన

బోచమ్, (పశ్చిమ జర్మనీ), మార్చి 21: రెండు బృహత్తర రోదసీ నౌకలను, బహుశా మూడువులో నో ఒకే సారిగా అంతరిక్షంలోకి రష్యా ప్రయోగించినట్లు తెలిపే రేడియో సంకేతాలు అందుతున్నాయని బోచమ్ అంతరిక్ష పరిశోధన కేంద్రం నేడు వెల్లడించింది.

ఇదివరలో ఎప్పుడూ కనీ వినీ ఎరుగనంతటి మహత్తర రోదసీ ప్రయోగం జరుగనున్నదనే వదంతులు కొంత కాలంగా మాస్కోలో వినవస్తూనే ఉన్నాయి.

బక్కొక్కదానిలో ముగ్గురేసి రోదసీ యాత్రికులు వంతున రెండు అంతరిక్ష నౌకలను రోదసిలోనికి ప్రయోగించటానికి ఒక నౌకలోని వారు మరో నౌకలోకి వెళ్లి దుర్భిణం జరపటానికి సోయుజ్ అంతరిక్షయాత్రికులు నన్నాపాలు జరుపుతున్నట్లుగా వదంతులు ప్రబలినవి.

ఇదివరలో మానవులతో మరో రష్యా ప్రయోగించిన పెద్దరకం రోదసీ నౌకల నుంచి వచ్చిన సంకేతాలను పారిస్ ప్రసారాలు ఇప్పుడు వినవస్తున్నాయనీ ఈ పరిశోధనాలయం ప్రధానాధికారి వెయింట్ కామిస్కీ వివరించారు.

రెండు రోదసీ నౌకలను ఒకేసారిగా ప్రయోగించినట్లు కనిపిస్తున్నదనీ, అయితే వాటిలో మానవులున్నారని చూడగా చెప్పలేమని ఆయన అన్నారు.

చిలకలూరిపేట మునిసిపాలిటీ

ప్రకటన

తే. 8—3—66 దిన చిలకలూరిపేట మున్సిపాలిటీకి కావలసిన డీసెల్ ఆయిలు, కిరోసిన్ ఆయిలు యింతరములదు మక్కువెం డర్లు తీసుకొనుటకు 21—3—66 నుంచి 28—3—66 తేదికి పిడిగించబడి ది.

(సం) ఒ. వి. సుబ్రహ్మణ్యం,

శ్రీకటరీ & స్పెషల్ ఆఫీసరు యిన్‌చార్జి.

తే. 18-3-66

చర్మవ్యాధులచే

బాధపడువారికి ముఖ్య విషయం:

మా ప్రధాన వైద్యులు

ఆర్. శంకరనారాయణన్, B.A;BL



ప్రసిద్ధ సిద్ధ వైద్యులు చర్మవ్యాధుల నిపుణులు ఈ క్రింది కేంద్రములకు వస్తున్నారు. తామర,తెల్ల మచ్చలు,చిడుము,సరాం: వగైరా వ్యాధులుగలవారు సరియ సంప్రదించి జాగ్రత్త పడుదలు పుచ్చుకొనండి.

22 మార్చి: తిరుపతి: హోటల్ భీమా. రైల్వేస్టేషన్ పక్క.

23 మార్చి: కడప: మైసూర్ మోడరన్ లాడ్జి, మెయిన్‌రోడు.

సంప్రదించువేళలు: ఉ. 8—12 & సా.2—5

ANANDA VAIDYASALAI. PALNI (S.I.)

ఏజెంట్లు కావలెను

వాచీలకు, గుండీలకు, స్టేషనరీ సామానులకు ఏజెంట్లు కావలెను. కాంపిల్సుకు వ్రాయండి

INDIA BUTTON COMPANY, Bara Bazar, Calcutta—7.

ఏజెంట్లు కావలెను

మిక్కిలి శీఘ్రమైన మా అలంకరణ సామగ్రియు ఫౌన్‌టెన్ కలంమీదను తమ వీరపు కావలసిన విక్రయం చుటకు నెలకు రు. 175 నుండి రు. 200 వరకు జీతము గలిగియు కమిషన్ పొందునట్టి మగవారైనా యువతులైనా కావలెను. పడే మా శాంపిల్ పెట్టెలు, వ్యాపార షరతులకు వ్రాయండి. వెంటనే ఉచితంగా సంగతులు.

Post Box 1477 (APT) Delhi-6.

తిరుపతి పురపాలక సంఘము — టెండరు నోటీసు

1966—67 సం॥కు తిరుపతి మునిసిపల్ ప్రజారోగ్యశాఖకు కావలసిన ఈ క్రింద తెలిసిన వస్తువులు సరఫరాచేయుటకు సీల్డు టెండర్లు 26-3-1966 వేది సా. 4 గంటల లోపుగా మునిసిపల్ సెక్రటరీ లేక వారి అనుమతి పొందినవారికి ఇవ్వకొనవచ్చును.

క్ర. నెం.	వస్తువు పేరు	కావలసిన పరిమితి సరఫరి	టెండరు డిపాజిట్టు
(1)	(2)	(3)	(4)
			రూ.
1.	బ్లీచింగు పౌడరు	6 మెట్రిక్ టన్నులు	100/—
2.	పీపాలు	1200 లిట్టర్లు	100/—
3.	మన్నెవుపొడి	50 మెట్రిక్ టన్నుల	100/—
4.	ఇనుప పారలు	100 నెంబర్లు	
5.	ఇనుప తట్టలు	100 నెంబర్లు	
6.	మురికికాలువ తీయుపారలు ఇనుపవి	100 నెంబర్లు	50/—
7.	ఇనుప దంతులు	50 నెంబర్లు	
8.	వెదురు గంపలు	2000 నెంబర్లు	50/—
9.	కొబ్బరిపుల్ల పొరకలు	2000 నెంబర్లు	25/—
	పెట్రోలు	4500 లిటర్లు	
	డీసెల్ ఆయిల్	20,000లిటర్లు	
	గ్రీస్	200 కి. గ్రా.	
	[illegible] ఆయిల్	400 లిటర్లు	
	[illegible] ఆయిల్	100 లిటర్లు	
	డిస్టిల్డ్ వాటర్	100 లిటర్లు	500/—
	Ante mosquito oil (దోమ నివారణ ఆయిల్)	10,000లిటర్లు	
7.	డబుల్ స్ట్రెంత్ ఇంజన్ ఆయిల్ (2—)	1000 లిటర్లు	
	SAE 9 లేదా 50—ఆయిల్ 1 కిలో లిట్టర్		

పై— పెండరు డిపాజిట్టు రొకముగా మునిసిపల్ ఖజానాలో చెల్లించి రసీదు పెండరు తోటి జతపరచవలెను. చెక్కులు ఒప్పుకోబడవు. ఇతర వివరములకు ఆఫీసు పనివేయు వేళలందు కనుగొనవచ్చును.

కె. రామరాజు,

తే. 18—3—66. మునిసిపల్ హెల్త్ ఆఫీసరు & సెక్రటరి ఇన్‌ఛార్జి.

ఆఫీస్ ఆఫ్ ది డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, స్టేట్ హెల్త్ ట్రాన్‌స్పోర్ట్ ఆఫీసర్, ముషీరాబాద్, హైదరాబాద్-20

అత్యవసర నియామకము

స్టేట్ హెల్త్ ట్రాన్స్‌పోర్టు ఆర్గనైజేషన్,ముషీరాబాద్, హైదరాబాద్‌లో ఈ క్రింది ఖాళీలు ఏర్పడినవి. అవసరమైన అర్హతలు గలిగిన అభ్యర్థులు స్వయముగా సాధారణ కాగితముపై దరఖాస్తు పారములోను, ఒరిజినల్ సర్టిఫికేట్లతోను 23—3—1966 నుండి 26—3—1966 తేదీల మధ్య ఆఫీసు పని వేళలో స్టేట్‌హెల్త్ ట్రాన్స్‌పోర్టు వారివద్దకు హాజరు కావలయును. ప్రభుత్వ లేక క్వాసి ప్రభుత్వ శాఖలలో పనిచేయు వారు తమ అధికారుల నుండి నిరాక్షేపణ పత్రమును తీసుకొని రావలెను.

క్రమసం.	ఉద్యోగము పేరు ఖాళీల సంఖ్య	వస్తుతం జీతం స్కేలు	అర్హతలు	వయస్సు
1	2	3		
1.	అసిస్టెంట్ (ట్రాన్స్‌పోర్టుఆఫీసరు(ఒకటి)	350—700	ఆటోమొబైల్ ఇంజనీరింగ్ లేక మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ మరియు రోడ్ (ట్రాన్స్‌పోర్టు లేక ఆటోమొబైల్ ఇండస్ట్రీలో 5 ఏండ్ల అనుభవము.	40 సం.లు
2.	మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్స్ (నర్సీస్ ఇంజినీర్స్) (ఆరుగురు)	220—375	ఎల్. ఎ. ఇ., 3 ఏండ్ల అనుభవము లేక గ్రేడ్ సర్టిఫికేటు లోపు ఏండ్ల అనుభవము లేక ఆటోమొబైల్ ఇండస్ట్రీలో 7 ఏండ్ల అనుభవము కనిన విద్యార్హతలు V పారము.	40 సం.లు
3.	మెకానిక్స్(ఒకటిపోడు)	100—135	ఆయా గ్రేడులలో యోగ్యతగలసర్టిఫికేటులుమరియు పూర్వానుభవములేక ఆయా గ్రేడ్‌లో 5 ఏండ్ల అనుభవము. V పారము వరకు చదివిన వారికి ప్రాముఖ్యత గలదు. ప్రాక్టికల్ పరీక్ష, వ్రాతపరీక్షలలో ఉత్తీర్ణులుకావలసియుండును.	35 సం.లు
4.	ఎలక్ట్రీషియన్స్ (మూడు)	100—135		
5.	పెయింటర్స్ (మూడు)	100—135		
6.	కోల్ బిల్డర్స్ (కార్పెంటర్స్) (ఒకటి)	100—135		
7.	పెయింటర్స్ (రెండు)	100—135		
8.	వెల్డర్ (ఒకటి)	100—135		
9.	హెల్పర్స్ (ఆరు)	55— 70	పదవ వృత్తిలో 3 ఏండ్ల అనుభవము. హయ్యర్ ఎలిమెంటరి తరగతి వరకు చదివిన వారికి ప్రాముఖ్యము గలదు.	30 సం.లు
10.	క్లీనర్—కమ్—కుక్స్ (పది)	55— 70	సామాన్యమైన వంటకములు తయారుచేయుటలోసామర్థ్యము మరియు మెకానికల్‌పనిలో ఆసక్తి	30 సం.లు
11.	క్లీనర్స్ (పదకొండు)	55— 70	మంచి శరీరధారుఢ్యము, మెకానికల్ పనిలో ఆసక్తి, హయ్యర్ ఎలిమెంటరి తరగతి వరకు చదువిన ప్రాముఖ్యముగలదు.	30 సం.లు

పై జీతపు స్కేలు మార్పు చేయుటకు అవకాశము గలదు.

స్టేట్ హెల్త్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్.

తాష్కెంట్ ఒప్పందంవల్ల ఫలితం శూన్యం

పి. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. గోరే వ్యాఖ్య

పూనా, మార్చి 20: తాష్కెంట్ ఒప్పందం భారత్—పాకిస్తాన్ సంబంధాలలో ఎట్టిమార్పు తీసుకురాలేదని కాశ్మీర్‌లో పాకిస్తాన్ క్లిష్టపరిస్థితులను కల్పించగలదనడంలో సందేహం లేదని ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. గోర్ నేడిక్కడ పేర్కొన్నారు.

నాగ, మిజో తిరుగుబాటు దార్లనుంచి భారత్ స్వతిరేకులకు శిక్షణ అయుధాలను పాకిస్తాన్ యిస్తుందని ఆయన అన్నారు.

పఖ్తూనిస్తాన్ ఉద్యమానికి, స్వాతంత్ర్య తూర్పు బెంగాల్ ఉద్యమాలను బలపరిస్తామని భారత్ ప్రకటిస్తే, పాకిస్తాన్ కాశ్మీరులపాలకు కట్టుదిట్టమైన జవాబు యిచ్చినట్లు కాగలదని శ్రీ గోరే ఇక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ పేర్కొన్నారు.

భారత్ పాకిస్తాన్ సంబంధాలు గురించి కేంద్ర విదేశాంగమంత్రి శ్రీ భుట్టో ఇటీవల చేసిన ప్రకటనలను గురించి ప్రశ్నించగా శ్రీ భుట్టో తెలియపర్చినవైతే శ్రీ గోరే సమాధానమిచ్చారు.

—o:o—

అదిలాబాద్‌లో కళాసమితి ప్రారంభం

అదిలాబాద్, మార్చి 20: అదిలాబాద్‌లో కళా సమితికి జిల్లాకలెక్టర్ శ్రీ కె. రంగారావు యిటీవల ప్రారంభోత్సవం జరిపారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ రాధాకృష్ణమూర్తి యీ సభకు అధ్యక్షత వహించారు. పట్టణంలోని యువ కవులు తమ రచనలను చదివారు.

ఈ సంస్థను అభివృద్ధిలోనికి తీసుకురావలసిందని కలెక్టరు సలహా యిచ్చారు.

—o:o—

మీరట్‌లో హర్తాళ్

పంజాబీసుబా ఏర్పాటుకు నిరసన

మీరట్, మార్చి 20 : పంజాబీసుబా ఏర్పాటుకు కాంగ్రెసు కార్యవర్గం చేసిన తీర్మానాన్ని నిరసిస్తూ నేడిక్కడ సంపూర్ణ హర్తాళ్ జరిపారు. జనసంఘ ఆధ్వర్యాన ఈ హర్తాళ్ జరిగింది.

ముందు జాగ్రత్తల నిమిత్తం నగర మేజిస్ట్రేట్ విన్నర్‌రాత్రి 144వ సెక్షన్ కింద నిషేధ ఉత్తర్వు జారీచేశారు. నెల రోజులు ఈ ఉత్తర్వు అమలులో ఉంటుంది.

ఈ ఉత్తర్వుకింద వూరేగింపులు, సభలు నిషేధించారు.

—o:o—

ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి

న్యూఢిల్లీ, మార్చి 20: ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి, శ్రీ పాల్‌హేజ్లన్ నేటి ఉదయం ఇక్కడకు చేరుకొన్నారు. వీరు ప్రస్తుతం ప్రపంచ రాజధానులలో పర్యటన చేస్తున్నారు. మంగళవారం ఇక్కడ ప్రారంభమయే సమితి ఆసియా దూరప్రాచ్య రాజ్యాల ఆర్థిక వ్యవహారాలసంస్థ సమావేశానికి హాజరయే ఆస్ట్రేలియా ప్రతినిధివర్గానికి వారు నాయకత్వం వహిస్తారు. వీరు ఇక్కడ వారం రోజులుంటారు.

ఉభయ కమ్యూనిస్టుపార్టీలు ఇప్పట్లో విలీనం కాలేవు

మితవాద పక్షం కార్యదర్శి స్పష్టీకరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 20 : అతివాద మితవాద కమ్యూనిస్టు పార్టీలు త్వరలో విలీనం కాగల అవకాశాలు తమకు కానరావటం లేదని భారత కమ్యూనిస్టుపార్టీ (మితవాద పక్షం) ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రాజేశ్వరరావు నేడు ఇక్కడ చెప్పారు.

సిద్ధాంతపరంగాను, ఆచరణరీత్యాను ఏ విభేదాలవల్ల వీలిక వచ్చిందో ఆ విభేదాలు ఉభయత్రా సంతృప్తికరమైన విధంగా పరిష్కారమైనప్పుడే రెండు పార్టీలు విలీనంచెందే అవకాశం ఉంటుందనికూడా ఆయన చెప్పారు

ఇటీవల పశ్చిమబెంగాల్, కేరళరాష్ట్రాలలో వచ్చిన ఉద్యమాలలో, అతివాద, మితవాద కమ్యూనిస్టుపార్టీలు ఇతర వామపక్షాలతో కలసి సన్నిహితంగా పనిచేశాయనీ, ప్రజా ఉద్యమాలు నిర్వహించే సమస్యపై ఉభయ పక్షాల మధ్య చర్చలు జరుగుతున్నాయని కూడా ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెల్పారు.

పశ్చిమ సార్వత్రిక ఎన్నికల విషయమై ఉభయ కమ్యూనిస్టు పార్టీల మధ్య అభిప్రాయస్థాయిలో ఎలాంటి చర్చలు జరుగలేదని శ్రీ రాజేశ్వరరావు చెప్పారు.

ఇటీవల భారత—పాక్ పోరాటం సందర్భంగా చైనీయుల పాత్రనుగూర్చి, పాకిస్తానీయులు దురాక్రమణ జరిపిన సమయంలో చైనీయులు భారత్‌కు పంపిన శ్రీమంతుగూర్చి, తదితర విషయాలనుగూర్చి విస్పష్టమైన నిర్ణయాలకువచ్చే నిమిత్తం సమావేశం కాగలిగేందుకు అతివాద కమ్యూనిస్టు డిటెమ్యూలనందరినీ విడుదలచేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ అన్ని సమస్యలపైన ప్రముఖ అతివాద కమ్యూనిస్టుల ఇప్పుడు విస్పష్టమైన అభిప్రాయాలు రూపొందియున్నట్లు ఇదమిత్థంగా తెలుస్తున్నదన్నారు. ఈసందర్భంలో ఆయన శ్రీయుతులు పి. సుందరయ్య, హెచ్.ఎస్. సుర్జీత్, పి. రామమూర్తిగారలను పేర్కొన్నారు.

కాంగ్రెసు ప్రభుత్వం, ప్రతిచోట ఆయా మయ పరిస్థితిని పుష్టిగాంచి, ప్రతి సమస్యను జటిలం చేస్తున్నదని, శ్రీ రాజేశ్వరరావు ఆరోపించారు. కమ్యూనిస్టుపార్టీలో వీలిక వచ్చిన తరువాత, కొన్ని రాష్ట్రాలలో మితవాద కమ్యూనిస్టులు వలుకుబడి పెరిగిందని ఆయన చెప్పారు.

రేపు సాయంత్రం తాము విజయవాడకు బయలుదేరివెడుతున్నామనీ, అక్కడనుంచి గుంటూరు, వరంగల్లు, ఖమ్మం, నల్గొండజిల్లాలకు వెడతామనీ, శ్రీ రాజేశ్వరరావు తెలియజేశారు. మార్చి 31వ తేదీన హైదరాబాద్‌కు తిరిగివచ్చి ఆ సాయంత్రమే ఢిల్లీకి బయలుదేరి వెడతామన్నారు.

రాష్ట్రాభివృద్ధికి వ్యవసాయం ముఖ్యం

బ్రహ్మానందరెడ్డి వివరణ

హైదరాబాద్, మార్చి 20 : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ముఖ్యంగా వ్యవసాయాభివృద్ధిపై ఆధారపడి ఉందని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ పేర్కొన్నారు.

రాష్ట్రంలో పరిశ్రమల సత్వరాభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నప్పటికీ, వ్యవసాయం ప్రాముఖ్యాన్ని ప్రభుత్వం తక్కువ అంచనావేయజాలదని ఆయన అన్నారు.

పరిశ్రమలకు ప్రాధాన్యం ఇస్తున్నంత మాత్రాన, వ్యవసాయాన్ని వెనుకకు నెట్టుతున్నట్లు కాదని శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు.

భారత్ కృషిక్ సమాజ ఆంధ్రప్రదేశ్ శాఖ వార్షిక మహాసభను శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభిస్తూ రాష్ట్రంలో పరిపాలనా యంత్రాంగాన్ని పూర్తిగా పునర్వ్యవస్థీకరించే విషయం తాము యోచిస్తున్నట్లు తెల్పారు.

వ్యవసాయావసరాలకుగాను 900 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసేందుకు ప్రభుత్వం పథకం వేసిందని ఆయన చెప్పారు. ఎరువుల దిగుమతికిగాను విదేశీమారక ద్రవ్యం [illegible] చేస్తామని కేంద్ర [illegible] హామీ ఇచ్చిన దృష్ట్యా, ఎరువుల సరఫరా పరిస్థితి మెరుగుపడగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

విదేశీ బుణాలకు వస్తురూపంలో చెల్లింపు

పారిశ్రామిక సంపన్న రాజ్యాలకు వాణిజ్యమంత్రి శ్రీ మనుభాయ్‌షా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 20:

భారతదేశానికి ప్రస్తుతంలభిస్తున్న బుణాలను వస్తురూపంలో తిరిగి చెల్లించే పీటుంటుందేమో పరిశీలించవలసిందిగా పారిశ్రామిక సంపన్న రాజ్యాలకు విదేశీవాణిజ్యశాఖ మంత్రి శ్రీ మనూభాయ్‌షా నేడు విజ్ఞప్తి చేశారు.

ఇది ప్రయోగార్థమైన పద్ధతిగా ఎగుమతి, దిగుమతి వ్యవహారాల సంబంధాలలో సమావేశాన్ని ముగిస్తూ శ్రీ షా అన్నారు.

భారత్ నేడు ఎదుర్కొంటున్న సవాలు ఈ దేశపు ప్రజలకు మాత్రమే కాదనీ, ప్రపంచమంతటా ఉన్నప్రజాస్వామ్య శక్తులన్నిటికీ సంబంధించినదనీ, గతంలో కన్నా మరింత ఉదారంగా మిత్ర రాజ్యాలు సహాయాన్ని పునఃప్రారంభం చేయాలనీ ఆయన కోరారు.

తేలిక షరతులుపై బుణాలేకాక, సంపన్న రాజ్యాలు వస్తురూపంలో తిరిగి చెల్లించే పద్ధతి అంగీకరించటం ద్వారా ఉభయులకు ప్రయోజనం చేకూరగలదని ఆయన అన్నారు. సాధనాలను చెల్లిస్తూ భారత్‌అభివృద్ధి చెందటానికి దోహదం చేకూరగలదని ఆయన అన్నారు.

బుణాలు తిరిగి చెల్లించే హామీలను భారత్ సర్వదా గౌరవిస్తున్నదని శ్రీ షా అన్నారు. విదేశీ సాంకేతిక కృషి ఆర్థిక సహాయాలను మనం బాగా ఇముడ్చుకుంటున్నామని ఆయన వివరించారు.

అర్థికాభివృద్ధికి కావలసిన మొత్తంలో దాదాపు 90 శాతం వనరులు ప్రజలనుంచే సమకూరాయని శ్రీ షా వివరించారు.

అభివృద్ధి కృషిలో మార్పులు తీసుకువచ్చే సాధనంగా మాత్రమే విదేశీ సహాయం పని చేస్తున్నదని వాణిజ్య మంత్రి వివరించారు.

చతుర్థ ప్రణాళిక ఆకృతిని శ్రీ షా సమర్థించారు. పెరుగుతున్న జనాభాకు అది తగినదని శ్రీ షా పేర్కొన్నారు.

వ్యవసాయం, వ్యవసాయాను బంధ పరిశ్రమలైన ఎరువులు, క్రిమిసంహారక మందులు, ట్రాక్టర్లు, పంపులు, డీసెల్ ఇంజన్లు తయారు చేసే కర్మాగారాలకు అవసరమైన వస్తువులు దిగుమతి చేసుకొనేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం యిస్తుందని శ్రీ షా పునరుద్ఘాటించారు.

ప్రభుత్వానికి నిష్టమైన సూచనలు చేయవలసిందిగా శ్రీ షా పారిశ్రామిక వేత్తలను కోరారు. వివిధ రంగాలలో లభించే విదేశీ మారకం పరిమితమైనందున, అన్ని వర్గాల వారిని సంతృప్తి పరచడం ప్రభుత్వానికి సాధ్యంకాదని శ్రీ షా హెచ్చరించారు.

వాణిజ్యంలో కంట్రోళ్లు గురించి శ్రీ షా ప్రస్తావించి ఈ సందర్భంలో ప్రభుత్వం నిష్పాక్షికంగా వుందని" అన్నారు. జాతీయ ప్రయోజనాలు, పరిమితమైన మన వనరులకు అనుగుణంగాసాధ్యమైనన్నిఅంశాలను తొలగించడానికి తాము సుముఖంగా వున్నామని శ్రీ షా వివరించారు.

ఎగుమతులను అభివృద్ధి పరచవలసిందని ఆయన పారిశ్రామిక వేత్తలను కోరారు

దిగుమతులకు ప్రత్యామ్నాయాలను కనుగొనడమే ప్రభుత్వ విధానమని శ్రీ షా స్పష్టం చేశారు. శాఖలలో జరిగే జాప్యాలను తొలగించడానికి ప్రభుత్వం సకల చర్యలు తీసుకొంటుందని శ్రీ షా మండలి సభ్యులకు హామీ ఇచ్చారు.

1965—66 లో పుస్తకాలు, వార్తాపత్రికలు దిగుమతులకు అడవంగా రూ. 1.6 కోట్ల విదేశీ మారకం శేషాయించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీ షా ప్రకటించారు.

పుస్తకాలు, వార్తాపత్రికల ఎగుమతిసంఘం అధ్యక్షుడు,శ్రీ.చిన్ చౌధురిమాట్లాడుతూఇప్పుడు కొద్దిమంది చేతులలో లైసెన్సులు ఉన్నాయని, వారు హోలబారు నవలలు, పోస్టు పుస్తకాలు చెత్త పుస్తకాలు దిగుమతిచేస్తున్నారని ఆరోపించారు.

దిగుమతులలో అభ్యుదయకరమైన విధానం అవలంబించాలని, భారతదేశంలోని ప్రచురణకర్తలు విదేశీపుస్తకాలను ముద్రించేందుకు సహకరించేటట్టు విదేశాలలోని ఎగుమతిదారులపై ఒత్తిడిచేయాలని శ్రీ చౌధురి సూచించారు.

పుస్తక వ్యాపారం పట్టబద్ధమైన పరిశ్రమకాదని, ప్రభుత్వానికి ఈ సందర్భములో తగిన విధానంలేదని శ్రీ చౌధురి అన్నారు. పుస్తకాల ఎగుమతి సంస్థను ఏర్పాటు చేస్తే అనతికాలంలోనే రెండు, మూడుకోట్ల రూపాయల విలువగల పుస్తకాలు విదేశాలకు ఎగుమతిచేయవచ్చునని ఆయన వివరించారు

శ్రీ ఆర్.ఎన్. బంగూర్ జనపనార పరిశ్రమ సమస్యలను వివరించారు. శ్రీ పి.సి. కపూర్ మాట్లాడుతూ రైల్వే వ్యాగన్ల ఎగుమతి విషయంలో యుగోస్లావియా, హంగేరీ పోలెండ్, తూర్పు జర్మనీలతో సంతృప్తికరమైన సంప్రతింపులు జరిగాయన్నారు. యుగోస్లావియా సహాయంతో వ్యాగన్లు కూర్చే కర్మాగారం నిర్మింపబడుతుందని ఆయన అన్నారు.

500 వ్యాగన్ల ఎగుమతి చేసేందుకు హంగరీతో ప్రభుత్వ వాణిజ్యసంస్థ రేపు ఒక ఆర్డరుపై సంతకాలు చేస్తుంది.

—o:o—

పంజాబీలకు భావే విజ్ఞప్తి

సుబాను తాము బలపరుస్తున్నట్లు ప్రకటన

వారణాసి, మార్చి 20—పంజాబీ సుబా ఏర్పాటు చేయాలని కాంగ్రెసు కార్యవర్గం చేసిన నిర్ణయానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న ఆందోళనను విరమించవలసిందిగా సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబాభావే నేడు పంజాబీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సిక్కులకు హిందువులకు మధ్య సామరస్య భావాన్ని కలుగజేయటానికి కృషి చేయవలసిందిగా కూడ ఆయన విజ్ఞప్తి చేశారు.

పంజాబీభాష మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయటం వలన ఏమి పని జరుగదనీ, దీనివలన అందరికీ మేలు జరుగుతుందనీ ఆయన అన్నారు.

భాషా రాష్ట్రాల ప్రతిపదికపై పంజాబీ సుబా ఏర్పడుతోందనీ దీనిని తాము ఆమోదిస్తున్నామనీ ఆచార్య భావే అన్నారు.

—:o:—

అమృత్‌సర్, మార్చి 20—పంజాబీసుబా ఏర్పాటుకు వ్యతిరేకంగా నిరాహార దీక్ష జరుపుతున్న జనసంఘం నాయకుడు శ్రీ యుజ్ఞదత్ శర్మ ఆరోగ్య పరిస్థితి ప్రమాదకరంగానే వున్నదని నేటిఉదయం ఆయనఆరోగ్యంగురించి చేసిన ప్రకటనలో పేర్కొనబడినది.

శ్రీ శర్మకు నిన్న రాత్రి నిద్రపట్టలేదనీ ఆయనను పరీక్షించిన వైద్యుడు చెప్పారు.

పాకిస్తాన్‌లో అంతర్యుద్ధ ప్రమాదం

అయూబ్ హెచ్చరిక

ఢాక్కా, మార్చి 20—దేశ సమైక్యతను ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్న విచ్ఛిన్న కర శక్తులు అంతర్యుద్ధం తెచ్చిపెట్టినట్లయితే దానిని ఎదుర్కొనేందుకు పాకిస్తాన్ సంసిద్ధం కావాలని అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ నేడు ఇక్కడ అన్నారు.

తూర్పు, పశ్చిమ పాకిస్తాన్‌లకు రాష్ట్రపతు స్వయం నిర్ణాయక ప్రతిపత్తి కల్పించాలంటూ ప్రతిపక్షం చేసిన సూచనలను, శ్రీ అయూబ్ నిశితంగా విమర్శించారు. ముస్లిం లీగ్ (అధికారపక్షం) మండలి సమావేశంలోప్రసంగిస్తూ ఆయన ఈ విమర్శ చేశారు.

తూర్పు పాకిస్తాన్‌లో ప్రతిపక్షం పేరుబాటు కోరుతూ కొత్తగా చేసిన సూచన పట్ల ఆధ్యక్షుడుఅయూబ్ ఆందోళన వ్యక్తపరచారు. విదేశీ వ్యవహారాలు, రక్షణ మినహా మిగతా అన్ని విషయాలలోనూ రాష్ట్రాలకు స్వయం నిర్ణయ ప్రతిపత్తి ఉండాలని ఈ వారాంతాన డక్కాలో జరిగిన అవామీలీగ్ మహాసభ్యులుడాటించింది.

ఉగాండాలో భూకంపం

100 మందికి పైగామృతి

కంపాలా, మార్చి 20—పశ్చిమ ఉగాండాలోని బంబాలో నేడు పెక్కు ప్రాంతాలలో భూకంపం సంభవించింది. భూకంపం వల్ల 100 మందికి పైగా మరణించినట్లు విశ్వసించబడుతున్నది.

పశ్చిమ కంపాలాకు 150 మైళ్లలోని పోర్టల్ రేవుకు సమీప పట్టణంలో ఇండస్ట్రి కూలిపోగా పెక్కుమంది గాయపడ్డారు.

సేన్‌కు సంయుక్త వామపక్ష మండలి లేఖ

కలకత్తా, మార్చి 20 : పశ్చిమబెంగాల్‌లోని సంయుక్త వామపక్ష మండలి ముఖ్యమంత్రి శ్రీ సేన్‌కు పంపిన లేఖను నేడు రాష్ట్రమంత్రివర్గం అనంపూర్తిగ చర్చించింది.

ఈ లేఖపై మంత్రివర్గం మంగళవారం నాడు తిరిగి చర్చలు జరుపగలదనీ, అటు పిమ్మట ముఖ్యమంత్రి సంయుక్త వామపక్ష మండలికి జవాబు పంపగలరనీ తెలుస్తున్నది.

సమైక్యత సంస్కృతుల పంజాబ్ విభజన

జనసంఘం, ఆర్య సమాజ్ నాయకుల సూచన: రెండురోజుల్లో ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 20 :

పంజాబ్‌కు చెందిన జనసంఘం, ఏక్ తా సమితి, ఆర్య సమాజ్ ప్రతినిధులు జోయాంగ మంత్రి శ్రీ జి. ఎల్. నందాతో నేడు మళ్లీ జరిపిన చర్చలలో, భాషాప్రాతిపదికపై పంజాబ్ రాష్ట్రం పూర్వవ్యవస్థీకరణకు తమ మద్దతు లేమిలో విశేషం చేసినట్లు తెలిసింది

ఇప్పుడు ఏర్పాటుచేయాలని తలపెట్టిన పంజాబీ, హర్యానా రాష్ట్రాలమధ్య సమైక్యతను సూచించే చిహ్నాలు ఉండాలని దేశీయాంగ మంత్రికి వారు కొన్ని ఇతర విషయాలతో పాటు విజ్ఞప్తిచేశారు. ఉభయ రాష్ట్రాలకు చండీగఢ్‌ను రాజధాని చెయ్యటంవల్ల సూచ ఉమ్మడిగా ఒకే గవర్నర్, హైకోర్టు, పబ్లిక్ సర్వీస్ కమిషన్, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి బోర్డులు ఉండేటట్లు చేయటంవల్లను ఇది సాధ్యంకాగలదని వారు భావిస్తున్నారు.

పంజాబీ భాష లిపి విషయంలో, దేవనాగరి, గురుముఖి లిపికు సమాన హోదా కల్పించాలనికూడా వారు కోరినట్లు తెలిసింది.

పంజాబ్ విభజనకు 1961 జనాభా లెక్కలుగాని, గ్రియర్‌సన్ సిపార్సులనుగాని ప్రాతిపదికగా తీసుకోవాలన్నది వారు చేసిన మరొక ప్రతిపాదన అని తెలియవచ్చింది.

పంజాబ్ పట్టణాలలో పోలీసుల అత్యాచారాలను గూర్చి వ్యాయమూర్తిచేత విచారణ జరిపించాలంటూ జనసంఘం చేసిన సూచనను పంజాబ్ హోంమంత్రి శ్రీ యాశ్‌కూడా బలపరచినట్లు తెలియవచ్చింది.

ఈ విషయాలను ప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో పరిశీలించగలదని శ్రీ నందా పంజాబీ నాయకులకు చెప్పినట్లు తెలిసింది.

ప్రస్తుతం నిరాహారదీక్ష కొనసాగిస్తున్న జనసంఘ నాయకులు శ్రీ యుజ్ఞదత్‌శర్మ, స్వామి సత్యానందలకు నిరశనవ్రతం విరమించవలసిందిగా నచ్చచెప్పేందుకు తమ వలుకుబడి వినియోగించమని దేశీయాంగమంత్రి మళ్లీ వారికి విజ్ఞప్తిచేసినట్లు తెలిసింది.

ఈ చర్చల సందర్భంగా వచ్చిన సూచనలపై తక్షణం నిర్ణయానికి వచ్చే వీలులేదనీ, అవి పరిశీలనలో ఉండగానే, నిరాహారదీక్ష కొనసాగిస్తున్న నాయకుల ప్రాణాలు కాపాడటం అత్యంతావశ్యకమనీ దేశీయాంగమంత్రి విశదం చేసినట్లు తెలియవచ్చింది.

పంజాబీసుబా విషయమై ఏర్పడిన కాబినెట్ ఉపసంఘం సభ్యులు శ్రీయుతులు ఎస్. సంజీవరెడ్డి, జి.ఎస్. పఠక్, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్‌కూడా నేటి చర్చలకు హాజరయ్యారు. ఈ వేళ చర్చలు మూడు గంటలకుపైగా కొనసాగాయి.

శ్రీయుతులు పఠక్, సంజీవరెడ్డిగారలతో కొద్దిసేపు సమాలోచనలు జరిపిన అనంతరము శ్రీ నందా, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుని పంజాబ్ నాయకులతో నేడు జరిగిన చర్చల దోరణిని తెలియజేశారు.

పంజాబ్ జనసంఘం, ఆర్యసమాజ నాయకులు నేడు చేసిన సూచనలను ప్రభుత్వం ఒకటి రెండు రోజులలో పరిశీలించగలదని అభిజ్ఞవర్గాలద్వారా తెలిసింది. ప్రస్తుతం పంజాబ్ వెళ్లిన కాబినెట్ కార్యదర్శి శ్రీ ధర్మవీర్ ఈలోగా తిరిగివస్తారు.

నేటి చర్చలకు హాజరైన పంజాబీ నాయకులలో కాంగ్రెసువాదుల ప్రతినిధి శ్రీ యాశ్, శాసనసభ్యుడు శ్రీ పీతేంద్ర, పార్లమెంటు సభ్యుడు శ్రీ జగత్‌నారాయన్, శాసనసభ్యుడు శ్రీ బలరామ్‌జీదాస్‌టాండన్, కెప్టెన్ శేఖ్‌చందర్, శ్రీ కిషన్‌లాల్, పంజాబ్ శాసనసభలోని జనసంఘం నాయకుడు డా. బలదేవ్‌ప్రకాశ్, శ్రీయుతులు రామ్‌గోపాల్‌వల్వాల, సంప్రకాశ్‌త్యాగి, సోమనాథ్‌మార్వా, రణబీర్ ఉన్నారు.

దేశరక్షణ నిబంధనలక్రింద అరెస్

ఆసియా సమిష్టి రక్షణ ఏర్పాట్ల ప్రసక్తేలేదు

భారత్ వైఖరిలో ఎత్తిమార్పు లేదని లోక్‌సభలో స్వరణ్ సింగ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 21 :

ఆసియా దేశాల సమిష్టి రక్షణకుపర్యాట్లు చేయాలనే ధోరణిలో భారత్ యోచించటంలేదని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో స్పష్టీకరించారు.

అదే ఎల్లప్పుడూ భారత్ అవలంబిస్తూ వచ్చిన దృక్పథమని, సమిష్టి రక్షణ ఒప్పందాల వల్ల రక్షణ చేకూరకపోగా, సభ్య రాజ్యాల సార్వభౌమ్యానికి భంగం వాటిల్లుతుందనే భారత్ విశ్వసిస్తున్నదని శ్రీ స్వరన్‌సింగ్ వివరించారు.

భారత్ తన సార్వభౌమ్యం ప్రతిపత్తిని కాపాడుకోవాలని దృఢంగా సంకల్పించిందని ఆయన వివరించారు.

భారత్ అణ్వస్త్ర రహిత మండలాల ఏర్పాటుకు మనుఖంగా ఉన్నదనీ, అయితే కమ్యూనిస్టు చైనా అణ్వస్త్రయుత రాజ్యంగా ఆవిర్భవించడంవల్ల ఆ యత్నం పురోగతి సాధ్య పడలేదని ఆయన వివరించారు.

చైనా అణ్వస్త్ర రాజ్యంగా రూపొందినప్పటినీ జపాన్ ప్రస్తుత, పూర్వపు ప్రధానులు చేసిన హెచ్చరికలను భారత్ ప్రభుత్వం గుర్తించిందా అని శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నించారు. ఇలా గుర్తించిన పక్షంలో, శ్రీ శాస్త్రి బ్రిటిష్ ప్రధాని విల్సన్‌తో చర్చలతో ప్రారంభించిన యత్నానికి అనుగుణంగా జపాన్, అమెరికా, సోవియట్ ప్రభుత్వాలతో సంప్రతించటం జరిగిందా అని కూడా ఆయన ప్రశ్నించారు.

అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌తో సమావేశం పరిధిలో ప్రధాని ఇందిరాగాంధి వియత్నాం సమస్యపై చర్చిస్తారా అని శ్రీ హెచ్. కామత్ మరొక ప్రశ్నించారు.

వియత్నాం పరిస్థితి ఆసియాలో శాంతి భంగం కలిగిస్తోందని జాన్సన్‌తో తాము చర్చించటం జరుగుతుందని ప్రధాని ఇందిరాగాంధి అన్నారు. ఇరుపాటుగా పరిణామం ప్రజ్వలితమై ఆసియా దేశాలకు వ్యాపించనియరాదనే కాంక్షిస్తున్నదని ప్రధాని వివరించారు.

జాన్సన్‌తో సంప్రతించి, అట్టి ప్రయత్నం తాను అణ్వస్త్ర వ్యాప్త నిరోధానికి సంబంధించిన కొన్ని ప్రతిపాదనలు పరిశీలన నిమిత్తం అమెరికన్ బ్రిటిష్ వారు ప్రకటించినట్లు తెలిపారని శ్రీ హెచ్. సి. సేథ్ పేర్కొన్నారు. ఈ విషయమై ప్రధాని ఇటీవల మాస్కో సందర్శించి

ఎం. జీవరెడ్డి

ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

అంగీకరించలేదని నావిగేటర్లు అంటున్నారన్నారు.

తిరుగు ప్రభుత్వం సవరిస్తే ఇంధన ధరల్లో ఏదో ఒక చర్యకు దిగుతారని ఆయన చెప్పారు.

ఎయిర్ ఇండియా సంస్థ బొంబాయి నుంచి మాస్కోకు, మాస్కో నుంచి లండన్‌కు నావిగేటర్లు లేకుండా విమానాలను నడుపుతున్నదని ఆయన తెలిపారు.

కాని పైలట్లుకూడా సమ్మెదారులతో చేతులు కలపడం శోచనీయమని ఆయన అన్నారు.

ఎయిర్ ఇండియా అధికారులతో నేటి ఉదయం సమ్మె పరిస్థితిని గురించి చర్చించామని, ఆ అధికారులు ఈ వేళ సాయంకాలం సమ్మె చేస్తున్న సిబ్బందిని తాత్కాలికంగా పని నుంచి తొలగిస్తారని ఆయన చెప్పారు.

శ్రీ బాబూభాయ్ చినాయ్ ప్రశ్నకు శ్రీ సంజీవరెడ్డి జవాబిస్తూ, క్రమ శిక్షణ చర్య ద్వారాను, ఉద్యోగులను తాత్కాలికంగా తొలగించడం ద్వారాను తాము గట్టిచర్యను తీసుకొంటున్నామని చెప్పారు.

పరిస్థితి దృఢ నైతికతో ఎదుర్కొనాలన్న కృత నిశ్చయంతో ప్రభుత్వం ఉన్నదని ఆయన ప్రకటించగానే సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అమెరికా వెళ్లే విమానాన్ని నడుపడానికి నావిగేటర్లు ముందుకు వచ్చారని, అయితే తాము ఇందుకు వ్యతిరేకించామని ఆయన తెలిపారు.

"సమ్మె చేస్తున్న వారికి ఆ గౌరవంయివ్వదలచుకోలేదు. క్రమ శిక్షణలేని వారు మన ప్రధాన మంత్రి ప్రయాణం చేసే విమానాన్ని నడపాలనేను కోరడంలేదు" అని ఆయన అన్నారు.

నావిగేటర్ల నిరాకరణ

లండన్, మార్చి 21 నావిగేటర్ల సమ్మె విరమణకు ఎయిర్ ఇండియా [illegible] పెంట్ యిచ్చిన గడువు నేటి సాయంత్రంతో ముగిసింది. సమ్మెను విరమించడానికి నావిగేటర్లు నిరాకరించారు.

సమ్మె చేస్తున్న వారిని నేటి రాత్రినుంచి తాత్కాలికంగా పనినుంచి తొలగించడం కోసం ఎయిర్ ఇండియాసంస్థ సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది.

మేనేజ్ మెంటు చర్య ఫలితంగా ఎయిర్ ఇండియా సిబ్బంది మొత్తం 6500 మందిలో సుమారు 50 వందల మంది ఉద్యోగాలను కోల్పోగలరని భావిస్తున్నారు.

ఎయిర్ ఇండియా సంస్థ ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు వారానికి 28 సార్లు విమానాలను నడుపుతోంది. దీనికి తోడు బి. ఓ. ఏ ఏ, క్వాంటాస్, ఆలిటాలియా, ఎయిర్ ఫ్లాట్, సిడిల్ ఆన్డ్ ఎయిర్ పన్ మొదలైన వాటి తరపున 44 సార్లు విమానాల రాకపోకలను అది నిర్వహిస్తోంది.

వ్యవసాయోత్పత్తి దృష్ట్యా పరిపాలన పునర్వ్యవస్థీకరణ

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 21 : వ్యవసాయోత్పత్తి, దృష్ట్యా రాష్ట్రంలో గ్రామ సేవకుల దగ్గర నుండి జిల్లా కలెక్టరు వరకు పరిపాలనను పునర్వ్యవస్థీకరించ చేయ గలమని నిన్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రకటించారు.

పరిపాలనలో గల లోపాలను గురించి కృషిక్ సమాజ వారు తమకు తెలియ జేస్తే తాము వాటిని పరిదిద్ద గలమని ఆయన యీ సమాజానికు తెలియ జేశారు.

గాంధి భవన్‌లో జరిగిన భారత్ కృషిక్ సమాజానికు చెందిన ఆంధ్ర శాఖకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ ఉత్సవానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తిమ్మా రెడ్డి అధ్యక్షత వహించారు.

కృషిక్ సమాజ తమ సమస్యలను సవిరంగా వరుస క్రమంగా పేర్కొనాలనీ, అట్లాగే అన్నింటిని ఒకేసారి ప్రభుత్వం ముందు పెట్టటం వలన లాభం ఉండదనీ ముఖ్యమంత్రి అన్నారు.

ఎరువుల దిగుమతికై విదేశీమారకాన్ని విడుదల చేయటానికి కేంద్ర ఆర్థిక మంత్రి అంగీకరించిన దృష్ట్యా యీ సంవత్సరం ఎరువుల సరఫరా సక్రమంగా ఉండ గలదనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వెలిబుచ్చారు. అయితే రాష్ట్ర అవసరాలు పూర్తిగా తీరగలవని అనుకోరాదనీ యీ సంవత్సరానికి కోరమండల్ కర్మాగారం ఉత్పత్తి ప్రారంభిస్తే పరిస్థితి మెరుగు కాగలదని ఆయన అన్నారు.

ఈ సమావేశంలోనే పాల్గొన్న రాష్ట్ర ఆహార శాఖా మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ, వ్యవసాయాన్ని శాస్త్రీయ పద్ధతులలో కొనసాగించే సౌకర్యం రైతులకు కలుగ జేయకపోతే వ్యవసాయం వల్ల రైతులకు ఏమి లాభం ఉండదని అన్నారు. ధాన్యానికి క్వింటాల్ ఒకటికి ఒకటి రెండు రూపాయలు ధర అధికం అయినంత మాత్రాన రైతులకు పెద్ద లాభం ఉండదు. దీని బదులుగా ఎకరా దిగుబడి పెరిగితే ఉదాహరణకు 20 బస్తాల నుండి 30 బస్తాలకో 40 బస్తాలతో పెరిగితే వ్యవసాయం ఎంతో లాభదాయకం అని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

వ్యవసాయదారులు తమ దృక్పథం మార్చుకొనాలనీ, విరివిగా విడదాడాలనీ యీ సమావేశంలో ప్రసంగించిన డా. చెన్నారెడ్డి అన్నారు. వాణిజ్య బ్యాంకులు వ్యవసాయదారునికి సహాయం చేయాలి. వ్యవసాయదారుడు యింక అదనపు పన్నులను బరించలేడు అని కూడా ఆయన అన్నారు.

వ్యవసాయపు పనుల కొరకే 900 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

మృతులైన జవాన్ల స్మారకచిహ్నం

న్యూఢిల్లీ, మార్చి 21: స్వాతంత్ర్యానంతర, దేశరక్షణలో ప్రాణార్పించిన వీర జవాన్ల స్మృతిచిహ్నం నెల్‌క్పటానికి ఢిల్లీలోని ధుర్‌వాలుకాన్‌వద్దనున్న రక్షణసిబ్బందికి సంబంధించిన కేంద్రంవద్ద ఒక స్థలం ఎన్నిక చేయబడినదని, రక్షణశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. ఎమ్. థామస్ నేడు లోక్‌సభలో చెప్పారు.

దౌర్జన్యచర్యలకు దిగటం ప్రజాస్వామ్యానికే ముప్పు

ఢిల్లీ సభలో వివిధ రాజకీయ నాయకుల హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 20 : ప్రజాస్వామ్య పరిరక్షణకై ప్రజలలో క్రమశిక్షణ ఉండటం ఎంతైనా అవసరమని వివిధ రాజకీయ పక్షాల నాయకులు, చరిత్రకారులు, అర్థిక వేత్తలు, మతవర్గాలవారు ఉద్ఘాటించారు. దేశములో ఇటీవల వివిధ ప్రాంతాలలో జరిగిన కల్లోలాలనుకూడ వారు విశేషంగా విమర్శించారు.

జైన్‌లోని నాత్మల్జీకి చెందిన అనువ్రత్ విహార్‌వారు ఏర్పాటుచేసిన రెండు రోజుల సమావేశపు ప్రారంభ సమావేశంలో వివిధ నాయకులు ప్రసంగించారు.

కోర్కెలను సాధించుకొనటానికై ఎవరో కొంత మతిహీనులు అవుర్జన్య చర్యలకు దిగటంవలన ప్రజాస్వామ్య ప్రాథమిక హక్కులకే భంగం కలిగింది అని తమ సందేశంలో ఉప రాష్ట్రపతి పేర్కొన్నారు.

సోషలిస్టు సమాజంలో అసౌర్జన్యమనుకలకు తావులేదని ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ సురేంద్రనాథ్‌ద్వివేదీ తమ ప్రసంగంలో అన్నారు. వివిధ ప్రాంతాలలో జరిగిన అవుర్జన్యాన్నాలు ఎవరూ నిర్వహించలేదు. అవి చెలరేగినవి. కాబట్టి రాజ్యాంగపరమైన అధికారానికి ముప్పు వాటిల్లినదని అనుకోనక్కరలేదని శ్రీ ద్వివేదీఅన్నారు. తమకోర్కెలను సరిగా అర్థంచేసుకోనకపోయినప్పుడు ప్రజలు ఇట్టి చర్యలకు దిగుతారు.

మెజారిటీ వర్గపు కోర్కెలను విస్మరించినప్పుడే ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడుతుందని శ్రీ ద్వివేదీ అన్నారు. గత ఎన్నికల్లో 54 శాతం ప్రజలు కాంగ్రెసుకు వ్యతిరేకంగా వోటుచేశారు. అందుచేత ప్రభుత్వం తన దృక్పథాన్ని మార్చుకొనాలి. ప్రజలను అణచివేసే విధానం అవలంబించరాదు.

పంజాబులో కాంగ్రెసు ఒక తొందరపాటు నిర్ణయం చేసింది. దానివలన విడిరింపులకు ప్రభుత్వం లొంగుతుందనే అభిప్రాయం కలిగిందని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్యపు పునాదులు హేతువాదంపైన ఆధారపడి ఉన్నాయిగాని, బలంపైనా, అధికారంపైన కాదని చరిత్రకారుడు శ్రీ రొమిలా థాపర్ అన్నారు. రాజకీయ పక్షాలు కూడ ఇట్టి దవుర్జన్యాలు ప్రోత్సహించరాదని ఆయన అన్నారు.

కొద్దిమంది చేతుల్లోనే అర్థికమరియు అధికారం ఉండటం, అధికారంలో ఉన్న కొద్ది మంది చేతుల్లోనే సర్వాధికారాలు కేంద్రీకరింపబడి ఉండటం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేశ్‌గుప్తా అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఆహారధాన్యాల పంపిణీ ప్రజలకు మేలుకలిగే పద్ధతిలోగాక ధనవంతులకు మేలు కలిగే పద్ధతిలో జరిగినందువలననే అక్కడ అల్లర్లు జరిగాయని ఆయన అన్నారు.

ముగ్గురు గెజిటెడ్ అధికారులపై చర్య

న్యూఢిల్లీ, మార్చి 20 : కేంద్ర నేర పరిశోధకశాఖకు చెందిన ప్రత్యేక పోలీస్ విభాగంవారు గత జనవరిలో జరిపిన దర్యాప్తుల ఫలితంగా, అక్రమ పద్ధతులను అవలంబించిన ముగ్గురు గెజిటెడ్ ఆఫీసర్లను మరో 49 మంది ప్రభుత్వోద్యోగులను శిక్షించారు.

ఇందులో ఒక గెజిటెడ్ ఆఫీసర్‌ను ఉద్యోగంనుంచి తొలగించారు. మరి ఇద్దరిని ఇతరత్రా శిక్షించారు.

మొత్తం 26 మంది గెజిటెడ్ ఆఫీసర్లపైన, 98 మంది ఇతర ఉద్యోగులపైన కేసులు వచ్చాయి.

పాకిస్తాన్ స్వాధీనంలోని భారత్ సరుకులు

కొన్నింటివిడుదలకు అంగీకారం

న్యూఢిల్లీ, మార్చి 20 : ఇటీవల జరిగిన భారత్ పాకిస్తాన్ పోరు కాలంలో, స్వాధీనం చేసుకున్న, భారత్‌కు సహాయంగా పంపబడుతున్న సరుకులను విడుదలచేయటానికి, పాకిస్తాన్ అంగీకరించినదని అధికార ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

సరుకుల విడుదలకు అనుసరించవలసిన పద్ధతి రూపొందించబడుతున్నదని ఆయన అన్నారు.

బ్రిటిష్ కొలంబియా పసిఫికులు వారి కెనడా మిత్రులు భారతప్రభుత్వం లక్షణసిరికి ఇచ్చిన 2000 రూపాయల చెక్కును, వారిపేర్ల జాబితాను ఈ నెల 16వ తేదీన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పరిశీలించారు. ఈ మొత్తాన్ని డాక్టర్ బానాన్‌వెస్ట్, డాక్టర్ ఎ. ఎస్. నెల్సన్ విదేశీద్రవ్యరూపంలో ఇవ్వడానికి వాగ్దానం చేశారు.

1966 చివరకు రాజమండ్రి కాగితం మిల్లులో ఉత్పత్తి

ముఖ్యమంత్రి ప్రకటన : రిపబ్లిక్ పోర్జ్ సంస్థ వ్యవహారంపై వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 21 :

రాజమండ్రి కాగితం మిల్లుల పని చురుకుగా అనుకున్న ప్రకారం కొనసాగుతున్నదనీ ఈ సంవత్సరాంతానికి మిల్లుల్లో వుత్పత్తి ప్రారంభం కాగలదనీ నేడు శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

శ్రీ జి. సి. కొండయ్య తదితరులు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబు చెబుతూ, యీ మిల్లులను ఒక జాయింటు స్టాకు కంపెనీకి బదిలీ చేయాలని ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని గట్టిగా సమర్థించారు. బదిలీ చేసిన తరువాత ప్రభుత్వానికి యీ మిల్లులో మూడోవంతు షేర్లు ఉంటాయి.

ప్రభుత్వం తన విధానాలకు భంగం రాని రీతిలో యీ మిల్లులు స్వయంగా పని చేయటానికి అన్ని విధాలా తోడ్పడగలదని ముఖ్యమంత్రి అన్నారు.

రిపబ్లిక్ పోర్జ్‌సంస్థ విషయమై వచ్చిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ, యీ పరిశ్రమ స్థాపనలో ప్రభుత్వం సహాయనైతికి అవలంబించగలదని అన్నారు.

రిపబ్లిక్‌పోర్జ్‌సంస్థను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నిర్వహించే ఉద్దేశ్యం లేదనికూడ ముఖ్యమంత్రి అన్నారు. ఇది 3—80 కోట్ల రూపాయల పరిశ్రమ అని, ప్రభుత్వానికి ప్రస్తుతం పెట్టుబడి శక్తి ఎక్కువగా లేదనీ ఆయన అన్నారు.

రిపబ్లిక్‌పోర్జ్ సంస్థ విషయమై వచ్చిన ప్రశ్నల పరంపరకు ముఖ్యమంత్రి జవాబు చెబుతూ, యీ సంస్థ రక్షణ ఉత్పత్తులకు ప్రాధాన్యం గల సంస్థ అనీ, దానికి సరియైన ఆర్థిక సహాయం చేసినట్లుఅయితే 6, 7 నెలలలో దీనిలో ఉత్పత్తి ప్రారంభం కాగలదని వివరించారు.

ఈ పరిశ్రమ విషయంలో కేంద్రప్రభుత్వం శ్రద్ధవహించితే రాష్ట్రానికి, దేశానికి మేలు చేసినట్లు కాగలదు. ఈసంస్థలో వాటాదారులు కొంతమంది తమ వాటాధనాన్ని చెల్లించనందున యిబ్బందులు ఏర్పడ్డాయి. వాటాధనం చెల్లించని వారికి నోటీసులు జారీ అయినవి. మార్చి 31 వ తేదీలోగా వాటాదారులందరూ యీ ధనాన్ని చెల్లించవలసివున్నది అని ముఖ్యమంత్రి వివరించారు.

ఈ సంస్థ తన వాటా ధనమైన 120 లక్షలను యింత వరకు వసూలు చేయలేక పోయింది.

రిపబ్లిక్‌పోర్జ్ సంస్థకు హామీ ఏర్పరుతులపై యివ్వబడిందో ఆయన వివరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం హామీ పైన పారిశ్రామిక అభివృద్ధి మండలి ఆ సంస్థ తరపున 128 లక్షలమేరకు హామీ యిచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు.

కర్మాగారం స్థలంలో పారిశ్రామిక పనులు పూర్తి అయినవని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

గోధుమ మండలాల నిర్వహణసరళి

పరిశీలక సంఘం తాత్కాలిక నివేదిక సమర్పించే అవకాశం

న్యూఢిల్లీ, మార్చి 21 : ఆహార మండలాల నిర్వహణ సరళిపై పరిశీలన జరుపుతున్న సంఘాన్ని గోధుమ మండలాలపై పిలిచి తాత్కాలిక నివేదికను సమర్పించవలసిందిగా కోరటం జరిగిందని శ్రీ పి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో ప్రకటించారు.

శ్రీ బాబూభాయ్ చినాయ్ ప్రశ్నకు సమాధానంగా మంత్రి పై విషయం తెలిపారు.

ఈ సంఘం సిఫార్సులు మాసాంతంలోగా అందుతాయా అని వాటిని ఈ విడు రాబోయే సెషన్‌లో అమలు జరుపుతారా అని శ్రీ చినాయ్ ప్రశ్నించారు.

ఈ సంఘం తాత్కాలిక నివేదిక సకాలంలోనే అందుతుందని ఆశిస్తున్నట్లు శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

రాజధానీ నగరంలో పరిశ్రమల పరోగతి

శ్రీ సంజీవయ్య ప్రశంస

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 21: "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగాలలో రాజధాని నగరంలో పరిఢిల్లుతున్న పారిశ్రామిక వ్యవస్థను చూశాక రాజధానినగరంలోనేగాక ఆంధ్రప్రదేశ్ అంతటిలో కూడా ఇట్టి పరిశ్రమలు పాచుగా వర్ధిల్లగలవని నాకు విశ్వాసం కలిగింది. పరిశ్రమలు వర్ధిల్లడానికి తగిన వాతావరణం సమాజసంపద ఆంధ్రప్రదేశ్‌లో పుష్కలంగా ఉన్నాయి. నేను చూసిన సంస్థల ప్రగతి నాకు తృప్తి కలిగించింది." అని భారత ప్రభుత్వ పరిశ్రమల మంత్రి శ్రీ దామోదరంసంజీవయ్య యివాళ ఉదయం సనత్‌నగర్ పారిశ్రామికవాడ, హిందూస్తాన్ యంత్ర కర్మాగారం, భారీ విద్యుత్ కర్మాగారంలను చూశాక 'ఆంధ్ర పత్రిక' ప్రతినిధికి తెలియజేశారు.

శ్రీ సంజీవయ్య ముందుగా సనత్‌నగర్ పారిశ్రామికవాడ చూశారు. వారికి పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ బి. ప్రతాపరెడ్డి స్వాగతమిచ్చి అక్కడవున్న పారిశ్రామిక వ్యవస్థలు ఉక్కు, ఇనుము, రాగి ముడిపదార్థాల కొరతను గూర్చి విదేశీ ద్రవ్యమారకం కొరతను గూర్చి ఎరుకపరిచారు. సనత్‌నగర్‌లో 91 పరిశ్రమలున్నవని వీటికితగిన ముడిపదార్థాలు, యంత్రపరికరాలు సరఫరా లేనందున అనుకున్న ఉత్పత్తిలో సగమే చెయ్యగలుగుతున్నవి, అందువల్ల ఆ కొరతను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం సహాయ పడాలని, భారత దేశంలోనే ఇది పెద్ద పారిశ్రామిక నగరంగా రూపొందించుతున్నామని తెలియజేశారు.

ఏప్రిల్ 2న విల్సన్‌తో ఇందిర చర్చలు

లండన్, మార్చి 21 : ఏప్రియల్ 2 వ తేదీనాడు భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఇక్కడ బ్రిటిషు ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్‌తో చర్చలు జరుపుతారు. అప్పటి కామె అమెరికా నాయకులతోను, ఫ్రెంచి నాయకులతోనుగూడా చర్చలు చేసివుంటారు. అమెరికా నుంచి తమ తిరుగు ప్రయాణంలో యిక్కడ ఆమె శ్రీ విల్సన్‌ను కల్సుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని యిక్కడ కామన్వెలు సమాచారబంధం ప్రతినిధి ఒకరు చెప్పారు.

మార్చి 25 వ శ్రీమతి ఇందిరాగాంధి భారత్‌నుంచి అమెరికాకు పయనమవుతారు. ఆమె 26 వ తేదీనాడు పారిస్‌లో ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్‌తో మాట్లాడుతారు. ఆ దేశ ప్రధాని పాంపిడోతో కూడా చర్చలు జరుపుతారు.

బ్రిటిష్ ప్రధానితో ఆమె చర్చలు లండన్ విమానాశ్రయంలోనే జరుగుతాయని తెలుస్తోంది.

ఆంధ్ర రైతుల చొరవ, ఉత్సాహం: కేంద్ర మంత్రి సుబ్రహ్మణ్యం ప్రశంస

న్యూఢిల్లీ, మార్చి 20—కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం రెండురోజులపాటు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించి నేటి రాత్రి ఇక్కడకు తిరిగి వచ్చారు.

సాంద్ర వ్యవసాయ పథకం అమలు జరుగుతున్న పశ్చిమ గోదావరి జిల్లాలో పెక్కు ప్రాంతాలను శ్రీ సుబ్రహ్మణ్యం సందర్శించారు. తైచుంగ్ నేటివ్—1, చైనాన్—2, తైచాన్—3 అనే కొత్త రకం వరి వంటను పశ్చిమ గోదావరి జిల్లాలో విస్తృతంగా సాగు చేస్తున్నారు.

తణుకు, తాడేపల్లి గూడెంలో జరిగిన సభలలో శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ ఎక్కువ రాలుబడి వచ్చే వరిని పండించడంలో చొరవ, ఉత్సాహం చూపుతున్న ఆంధ్ర రైతులను అభినందించారు.

భారత్ రైతులలోగల శక్తి సామర్థ్యాల పట్ల శ్రీ సుబ్రహ్మణ్యం విశ్వాసం వ్యక్తపరుస్తూ, ముఖ్యంగా ఈ కాలి సమయంలో అనావృష్టిని లెక్కపెట్టకుండా రైతులు మంచి పంట పండించడం తనకు ఆనందం కలిగించిందన్నారు.

ఈ పర్యటన తనకు మంచి అనుభవం కల్గించిందని, ప్రస్తుత క్లిష్ట పరిస్థితులను భారత్ అధిగమించగలదా ? అనే విషయంలో సందేహాలు తొలగిపోయాయని శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

ఇతర ప్రాంతాలలోని రైతులు కూడా ఎక్కువ ఫలసాయాన్నిచ్చే పంటలు పండించేందుకు ఉత్సాహం చూపినట్లయితే ఆహార సమస్య త్వరలోనే పరిష్కారం కాగలదని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

రైతులకు ప్రభుత్వం పెట్టుబడులను సకాలంలో సమకూర్చడానికి శాయశక్తులా కృషి చేస్తుందని శ్రీ సుబ్రహ్మణ్యం హామీ ఇచ్చారు.

శ్రీ సుబ్రహ్మణ్యం వెంట పర్యటించిన ఆంధ్రప్రదేశ్ ఆహార, వ్యవసాయ శాఖల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ కాలంలో సమృద్ధిగా ఎరువులు ఇతర సహాయాలను అందజేస్తే ఆంధ్రప్రదేశ్‌ఆహారధాన్యాలు అధికోత్పత్తిచేసి తరుగు రాష్ట్రాలకు సరఫరా చేయగలదని చెప్పారు.

తైపే, మార్చి 20 : సోషలిస్టు చైనా (పెంగ్‌జా) అధ్యక్షుడికి ఏర్పాటు చేసిన పెంగ్‌జా జరుగుతున్న ఎన్నికలో విజయాంగీకై పెక్ బక్కరే అధ్యక్షుడ్ని ఉన్నట్లు కామింగ్ టాంగ్‌చైనా పార్లమెంటు నిన్న ప్రకటించింది. ఆయన అభ్యర్థిత్వాన్ని మొత్తం 1442 మంది సభ్యులలో 1368 మంది ఆమోదించినట్లు ఆ ప్రకటన పేర్కొన్నది.

విద్యార్థులపై కేసుల ఉపసంహరణ

కేరళ ఇన్‌స్పెక్టర్ జనరల్ వెల్లడి

త్రిచూర్, మార్చి 21: ఆహారఆందోళన, కేరళబంద్‌ల సందర్భంగా విద్యార్థులపై మోదయిన కేసులను ఉపసంహరించటం జరుగుతుందని రాష్ట్ర ఇన్‌స్పెక్టర్‌జనరల్ శ్రీ రామఅయ్యర్ నిన్న పి. టి. ఐ. విలేకరితో చెప్పారు.

సుమారు 105 కేసులను యిప్పటికే ఉపసంహరించడం జరిగిందని మరో ముప్పయిమంది పై వున్న కేసులను రాష్ట్రప్రభుత్వం త్వరగా పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

'వియత్నాంలో బ్రిటన్ సైనికంగా జోక్యం చేసుకోదు'

స్టీవర్ట్ ప్రకటన

లండన్, మార్చి 21: వియత్నాంలో సైనికంగా తాము జోక్యం చేసుకోనబోమని బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ మైఖేల్ స్టీవర్ట్ నిన్న ఇక్కడ చెప్పారు.

వియత్నాం సమస్యపై సంప్రతింపులు జరిపేందుకు ఆవరిపక్షంవలే అమెరికా కూడా ముందుకు రావట్లయితే వియత్నాంపై అమెరికా వైఖరిని తాము ఆమోదించి వుండేవారము కాదని ఆయన అన్నారు.

సుబేదారు రాజుకు ఏలూరులో సన్మానం

ఏలూరు, మార్చి 21 : ఇటీవలి విధిస్తాన్ యుద్ధంలో ప్రత్యేక గడించిన సుబేదార్ రాజుకు సన్మానించే నిమిత్తం మొన్న యిక్కడ పశ్చిమక్షేత్రం ఏలూరులో, జిల్లా పోలీస్ సూపరింటెండెంటు శ్రీ ఎం.వి. రమణారెడ్డి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. సభలో సర్వశ్రీ శంకర శ్రీనివాసరావు, డి. శివకుమారశాస్త్రి, పల్లారి బలరామకృష్ణ, కొండముది శ్రీ రామచంద్రమూర్తి, అడిషనల్ జిల్లాజడ్జి శ్రీ కె. వెంకటేశ్వరరావుగారు, శ్రీ రాజు సేవలను ప్రశంసిస్తూ ఉపన్యసించారు. స్థానిక యువజన సంస్థ కార్యదర్శి, శ్రీ [illegible] రావు శ్రీ రాజును సత్కరించారు. (స్వ. వి)

మీ లైటింగ్ ఏర్పాట్లలో ముఖ్యమైన అంశమేది?



ఫిలిప్స్ లైటింగ్ సామగ్రివల్ల మీకు యివన్నీ లభిస్తాయి

గరిష్ఠ పరిమాణంలో కాంతి లభించాలంటే, అన్ని లైటింగ్ పరికరాలు చక్కగా పనిచేయాలి. ఫిలిప్స్ వారికి యిది క్షుణ్ణంగా తెలుసును. పరికరాలన్నింటినీ అంతర్జాతీయ ప్రమాణాలకు మించిన ప్రమాణంలో తయారుచేస్తారు. ఫిలిప్స్ ఉత్పత్తి దశలలోని పరీక్షలు మామూలు పరిస్థితులకంటె చాలా కఠినంగా ఉంటాయిగనుక ఎక్కువకాలం ఎక్కువకాంతినిస్తూ చిరకాలం పనిచేయడంలో వీటికివేసాటి. అందువల్ల బల్బులు మార్చవలసిన అవసరం అంతత్వరగా ఏర్పడదు. ఖర్చులు కనిష్ఠ ప్రమాణంలో ఉంటాయి. అంటే లైటింగ్ సామగ్రి విషయంలో మీరు కోరేవన్నీ, ఫిలిప్స్ సామగ్రివల్ల లభిస్తాయి. అవి ఏమిటంటే, గరిష్ఠ పరిమాణంలో కాంతి, దీర్ఘకాలం మన్నిక, చిక్కులులేకుండా పనిచేయడం, ఖర్చులు తక్కువ.

ఫిలిప్స్‌వారి అనేక 'ఇన్‌డోర్' పరికరాల్లో ఇవి కొన్ని



చివరకు మితవ్యయానికి ఫిలిప్స్‌నే కోరండి PHILIPS



జ్ఞాపకం వుంచుకోండి— మంచి బల్బులు ఉపయోగిస్తేనేగాని మంచి లైటింగ్ సామగ్రి బాగా పనిచేయదు. అందుకనే ఫిలిప్స్ TL బల్బులకావాలని అతగండి. దానిస్థానే పెంటుపూత అంతటా సమంగా వుంటేలా మాత్మపరీక్షలు చేయబడ్డాయి. కనుక దాదాపాలం మంచివెల్తురు నిస్తాయి.

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామసం. ఫాల్గుణ బహుళమాసాన్య 1966 సం. మార్చి 22 మంగళవారం మంగళ॥ అమావాస్య ప. 10—16; ఉ. భా: రా. 3—58; వర్జ్యం: ప. 12—5 మొ. 1—51 వరకు.

శ్రీ వరాళవసనామ సం: చైత్ర శు: పాడ్యమి 1966 సం. మార్చి 23 బుధవారం బుధి॥ పాడ్యమి: ప. 12.10, తెల్ల: తె 6.2, వర్జ్యం: సా. 4 59 నుండి 6 43 వరకు

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర తుప్రియము తమ మనంబునకగు దా
మోదరునకు నవి పేయకునికి
పరాయణము పరమ ధర్మపథముంతెల్గెన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామసం. ఫాల్గుణ బహుళమాసాన్య మంగళవారం

పంచాయతీరాజ్

—:o:—

పంచాయతీరాజ్ బడ్జెట్ పద్దుపై శాసన సభలో చర్చ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థ పని చేస్తున్నదనే నిశిత విమర్శకు గురియైంది. ప్రతిపక్షాల వారేగాక అధికార పక్షానికి చెందిన కాంగ్రెసు సభ్యులు కూడా పంచాయతీ పాలనలో కన్పిస్తున్న అవలక్షణాలను తెగనాడారు. బంధుప్రీతి, పక్షపాతి పక్షపాతం, లంచగొండితనం విచ్చలవిడిగా సాగుతున్నట్లు ఆరోపించారు. ఈ ఆరోపణలలో చాలామటుకు నిజం లేకపోలేదు. పంచాయతీరాజ్ పథకం ప్రవేశపెట్టేటప్పుడు ప్రధాన కార్యదర్శి కూడా పంచాయతీ వ్యవస్థ ఇలా కాకుండా ఏ ఉదాత్త లక్ష్యాలతో ఈ వ్యవస్థను సంకల్పించారో ఆ లక్ష్యాలను సరిగా అర్థం చేసుకోక దోషాలు; అర్థం చేసుకొన్న ఆచరణలో పెట్టక దోషాలు. అధికార వికేంద్రీకరణ ద్వారా ప్రతి గ్రామాన్ని స్వయం పరిపాలనాధికార ప్రతిపత్తిగల యూనిట్‌గా చేయాలన్నది ఉద్దేశ్యం. ఆ ఉద్దేశ్యం అమలుకు నోచకపోయింది పంచాయతీ అన్నది గ్రామాభ్యుదయానికి, ప్రజా సేవకు ఏర్పాటైన వ్యవస్థగా కాక, స్వార్థ ప్రయోజనానికి అధికార ప్రాబల్యానికి సాధనంగా మాత్రం పరిగణించడం జరుగుతోంది. కాగా ఈ నాడు పంచాయతీ వ్యవస్థలో అనేక అవలక్షణాలు నెలకొని ఉన్నాయంటే ఏమీ లేదు పై చెప్పుకున్నట్లు సక్రమంగా పని చేయకుండా పోవడానికి బాధ్యత గల అధికారులు కూడా సమిలి, పంచాయతీ పెసిడెంట్లతో పరస్పర అవగాహన పాలువడుతున్న సందర్భాలు కూడా ఉన్నవి.

పంచాయతీరాజ్ సక్రమంగా అమలు జరగాలంటే అటు ప్రభుత్వ దృక్పథంలోనూ, ఇటు పంచాయతీ రాజ్ సంస్థలకు ఎన్నికయ్యే ప్రజా ప్రతినిధుల మనస్తత్వంలోనూ మార్పురావాలి. ప్రజా ప్రతినిధులకు ఇతోధిక అధికారాలిస్తూ సమగ్రమైన శాసనం చేసినంత మాత్రాన సరిపోదు. ఆ శాసనం సక్రమంగా అమలు జరిగేట్లు చూడటం ముఖ్యంగా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైనవారు తమకు సంక్రమించిన అధికారాలను స్వార్థ ప్రయోజనాలకు, అధికార ప్రాబల్యానికి దుర్వినియోగం చేయకుండా అరికట్టడం ప్రభుత్వం విధి. ఇంతవరకు పైన ప్రభుత్వాధికారంలో ఉన్నవారు, పరిషత్, సమితులలో తమ పార్టీకు బలమున్న నిలువు కొనేందుకు తమవారు ఎన్నికయ్యేట్లు చూస్తున్నారని, వారు ఎటువంటి అవకతవకలు చేస్తున్నా ఉపేక్షించి దారి కుంటున్నారని, పంచాయతీ వ్యవస్థలు అప్రతిహతంగా తయారవడానికి ఇదే కారణమని ఒక వాదున్నది. ఇటువంటి వాదుకు అవకాశం లేకుండా చేయాలి. అదేవిధంగా పంచాయతీ సంస్థలకు ప్రజల ప్రతినిధులుగా ఎన్నికైనవారు పంచాయతీ అన్నది ఒక గ్రామాభ్యుదయానికి పాటుపడే సంస్థ మాత్రమేగా కి, మొత్తం దేశాభ్యుదయానికి పునాది వంటిదని. పునాది సరిగా లేనప్పుడు దేశం నిలువలేదని గ్రహించడం అవసరం. ఇన్నటికైనా ఈ గ్రహింపు లేకపోతే దేశానికి మేలుకన్నా కీడే ఎక్కువ. అటువంటప్పుడు పంచాయతీ రాజ్ వ్యవస్థను కొనసాగించడం కన్నా ఎత్తివేయడమే మంచిదవుతుంది.

ప్రాంతీయ గవర్నర్ కాదలుస్తున్న లావోస్ సైన్యాధిపతి

వియెంటీన్, మార్చి 20 : లావోస్‌లోని తటస్థ సైన్యాధిపతి జనరల్ కాంగ్‌లీ ఒక సైన్యాధికారిగా గాక ప్రాంతీయ గవర్నర్‌గా భావించబడాలని కోరుకొంటున్నట్లు ఇక్కడి ఉన్నతాధికార వర్గాల్లో చెబుతున్నారు.

తటస్థ సైన్యం అధినేతగా పనిచేసే ప్రాంతంలో ఆర్థిక అభివృద్ధి జరుగాలని కాంగ్లీ ఎంతో ఆతృతగా ఉన్నారు. ఈ ప్రాంతంలో రక్షణ బాధ్యతలను సీనియర్ అధికారులకు వదలి వేయాలని ఆయన భావిస్తున్నారు అని వారు అన్నారు.

మాంగ్‌సాయిలోని సైనిక ప్రధాన కార్యాలయానికి వారానికి ఒకసారి మాత్రమే వస్తున్నారు. ఈ రాక కూడా కేవలం తన వారికి ధైర్యం చెప్పటానికి, ప్రోత్సాహం యివ్వటానికే చెబుతున్నారు.

సింహావలోకనం:

దౌర్జన్య నిరోధం: కాంగ్రెసు కర్తవ్యం

దేశంలో పలువోట్ల ప్రజలు పిచ్చిపట్టినట్లుగా ఒకే వరుస హింసాకాండలను, గృహదహనాలను సాగిస్తున్నారు. ఈ సమయమైన ఇంకా ఉపేక్ష వహించక కార్యాచరణకు పూనుకోవలసిన సమయం అయిన్నదైంది.

పైవారు దురాక్రమణ జరిపి నప్పుడు మాత్రమే భారతీయులు ఆ ఆక్రమణను ప్రతిఘటించడానికి శాంతిగా గా మారుమూల పిరులుగా నడుచుకోగలేమా?

భారతదేశం అహింసను పుట్టనిల్లు. ఏదైనప్పటికీ హింసంటే ఏదేశంలోనైనా అధర్మం ప్రభవించింది అనేచోటనే హింసాకాండ పుష్కలంగా సాగుతున్నదు. అహింసా ధర్మం ప్రజాజీవనం మంచి హింసను తొలగించలేకపోయినట్టు కనబడుతున్నది. భారతదేశానికి స్వాతంత్ర్యమొచ్చి ఎడ్డెటనుకు పదేళ్ళు గడిచాయి. ఈ మధ్యనే దేశంలోనికి సార్లు అల్లర్లు జరిగాయి. అనేకదేశాలలో 180 సంవత్సరాలక్రితంలోనూ ఇన్ని అల్లర్లు జరిగివుండవు. అల్లర్లు ఎక్కువగా జరిగాయంటే మనుష్యులు ఎక్కువగా చనిపోయి పుంటారని అర్థంచేసుకోవచ్చును. బ్రిటిష్‌వారి పరిపాలన సమయంలో కన్నా స్వాతంత్ర్యానంతరం జరిగిన అల్లర్లలో పోలీసులు కాల్పులవల్ల అనేకులు మరణించారు.

అందువల్ల శాంతమన్న కంటికి కనిపిస్తున్న దానికన్నా బాగాలోతైనది. అయితే ప్రస్తుత కర్తవ్యం పశ్చిమ బెంగాల్, పంజాబులోనే ముందుగా ఏర్పాట్లు చేసికాని, చేయకుండా కాని అల్లర్లు జరిపిస్తున్న వారిపట్ల జాగ్రత్త వహించాలి. వారిని గణద్రోహులని, అర్థంచేసుకుంటూ జరుగుతున్న ఈ అల్లర్లను మందుగానో, వెనకనో అణిచివేయ తప్పదు. ఇదివరలో అలానే జరిగింది. ఇప్పుడుకూడా అలానే జరుగుతుంది. కాబట్టి సంగతిని చెప్పుకోవాలి. అల్లర్లు అణిచివేయనా అలాగాయాలు పుండిపోతాయి. అవి మానటానికి చాలరోజులు పడుతుంది. ముఖ్యంగా పంజాబు స్థితి శోచనీయంగా వున్నది. అక్కడ ఇప్పుడు జరుగుతున్న అల్లర్లు ప్రజలు, అధికారులు తగువులాట. కొట్టటంకాదు. అక్కడ మతాతీతమైన ఆవేశ తీవ్రాన్ని ప్రవేశపెట్టారు. దానితో హింసాకాండలు పెచ్చుమీరిపోతున్నాయి. ఈ పరిస్థితిలో విదేశీయులపట్ల విషయం బహిర్గతమవుతున్నది. అక్కడ ఏకరువుపుతాలవారి మధ్య సంబంధాలను చెడగొట్టానికి ప్రయత్నిస్తున్నారో ఆరెండు మతాలవారు ఒకరి కొకరు బాగా నష్టపోయారు. పంజాబులోనే సింధీ పంజాబీమాట్లాడే హిందూకుటుంబాలను పరిశీలిస్తే అరుదుగా అల్లరిక్కుఅయినా లేని కుటుంబం కనబడదు.

అసలు దేశంలో అల్లర్లు జరగటానికి మూల కారణం ఏమిటో కనుక్కోవాలి. దుర్మార్గం పైపైనే దాగివుండి ఎవరు ఏమన్నప్పటికీ, అసలు కష్టంచేసుకోలేనా కట్టలు తెంచుకుని బైటపడటానికి కారణం ఏమిటి? ప్రజలు అసంతృప్తులు—అని నిజమైనదని అయినా కావచ్చును లేక తెచ్చిపెట్టుకుని నటించేనైనా కావచ్చును—ప్రభుత్వం దృష్టి తీసుకురావటానికి శాంతియుతంగా ఏమన్న చెప్పవచ్చును. ప్రజాస్వామ్యంలోవారికి అట్టి హక్కుకూడా వున్నది. కాని వారు ఆ పద్ధతులను నియోగించుకోకుండా సరాసరి హింసాకాండల్లో పాలుపడుతున్నారంటే అందుకు కారణం ఏమై వుంటుంది?

• • •

భారతదేశం, పరిపాలనా ప్రాంతం అనేవి మనకు విడదీయరాని ఒకటిగా అల్లుకుపోయిన తత్వాలు. ఈతత్వాలు దేశంలో ఎప్పుడూ పుంటూనే వున్నాయి. వీటివల్ల దుష్ఫలితాలు జరిగేప్రమాదం కొంతవున్నది. ప్రజలలో అసంతృప్తి దారిద్ర్యంపట్టి పీడిస్తున్నది. ప్రజలకు అవసరాలు పూరించలేని పాలన హింసాకాండలకు ప్రేరేపిస్తున్నది కొంతవరకు దారిద్ర్యమే. కాని అన్నిటికన్నా పెద్ద ప్రమాదం బయటి వైపున్నది. పొరుగు, పితృతులమధ్య టారం నానాటికీ పెరిగిపోతున్నది. దేశంలో స్వేచ్ఛ ఎన్నికలు, న్యాయమైన ఎన్నికలు జరుగుతూనే వున్నాయి. ప్రజాస్వామ్యానికి మన్నన తప్పక ఏర్పాట్లు కూడా వున్నాయి. ఇవి పొరుగు, పితృతుల సమస్య వున్న అంటరాని ప్రశ్నాంశ పరిస్థితికి పెద్ద బెదరుగా వున్నట్టు కనబడుతున్నది.

పరిస్థితి ఇలావుండటానికి ఒకకారణం వున్నది. అదిమనుష్యుల వాస్తవికే దృష్టిలోకం. పొరుగు, పితృతుల మధ్య వున్న సంబంధాలలో మానవతాభావం సంస్కారైనా కనబడదు. ప్రజలు దారిద్ర్యం, బాధలతో పరితపిస్తున్నారు. ప్రభుత్వంవారికి విముక్తిని చూపించటం లేదు సరికదా మానవతనకైనా సానుభూతిని ప్రదర్శించటంలేదు. పరిపాలనా యంత్రాంగం బ్రష్టుపట్టిందనైన పరిపాలనలో వున్నది. ప్రజల కష్టాలపట్ల పరిపాలనా యంత్రాంగం చూపించే కుటుంగిట్టిన దోరణికూడా తుదిరూపంలోనే వుంటున్నది. పరిపాలనా యంత్రాంగం ఎక్కడైతే ఎక్కువగా ప్రజాజీవనం పైన ఆధారపడివున్నదో అక్కడే అది అత్యంత కర్కశంగా ప్రవర్తిస్తున్నది. చిట్టచివరి లోపాలు పరుచుకున్న ప్రజల పట్ల ప్రభుత్వ కార్యాలయాల్లో కైత్యేస్థేపట్ల, బస్సు స్టాండులు, ఆసుపత్రుల్లో, తపాలా కార్యాలయాలు, ఆస్పత్రుల్లో, తపాలా వ్యవస్థలోనూ సైతం మొరటుగా ప్రవర్తిస్తున్నదు. ఈ విధంగా ప్రవర్తిస్తే ఎవరైనా దుష్ఫలితాలకు దిగకుండా వుండలేరు.

ఇది బస్సులకు తగులబెట్టిన వారిని, రైలు పట్టాలను తొలగించిన వారిని సమర్థించటం కాదు. అసలు వారిని ఎవరూ సమర్థించరు. కావాలని దుష్ప్రవర్తనచేసే వారిని, చేయించే వారిని, జాతీయ అస్తులను ధ్వంసంచేసేవారి పట్లఅత్యంత కటినంగా ప్రవర్తించటం అవసరం. అయితే ఇలాంటివారి వాస్తవికే పరిస్థితులు, పితృతుల మధ్య వున్న సంబంధాలలో మానవతాభావం సంస్కారైనా కనబడదు. ప్రజలు దారిద్ర్యం, బాధలతో పరితపిస్తున్నారు. ప్రభుత్వంవారికి విముక్తిని చూపించటం లేదు సరికదా మానవతనకైనా సానుభూతిని ప్రదర్శించటంలేదు. పరిపాలనా యంత్రాంగం బ్రష్టుపట్టిందనైన పరిపాలనలో వున్నది. ప్రజల కష్టాలపట్ల పరిపాలనా యంత్రాంగం చూపించే కుటుంగిట్టిన దోరణికూడా తుదిరూపంలోనే వుంటున్నది. పరిపాలనా యంత్రాంగం ఎక్కడైతే ఎక్కువగా ప్రజాజీవనం పైన ఆధారపడివున్నదో అక్కడే అది అత్యంత కర్కశంగా ప్రవర్తిస్తున్నది. చిట్టచివరి లోపాలు పరుచుకున్న ప్రజల పట్ల ప్రభుత్వ కార్యాలయాల్లో కైత్యేస్థేపట్ల, బస్సు స్టాండులు, తపాలా కార్యాలయాలు, ఆస్పత్రుల్లో, తపాలా వ్యవస్థలోనూ సైతం మొరటుగా ప్రవర్తిస్తున్నదు. ఈ విధంగా ప్రవర్తిస్తే ఎవరైనా దుష్ఫలితాలకు దిగకుండా వుండలేరు.

ఇది బస్సులకు తగులబెట్టిన వారిని, రైలు పట్టాలను తొలగించిన వారిని సమర్థించటం కాదు. అసలు వారిని ఎవరూ సమర్థించరు. కావాలని దుష్ప్రవర్తనచేసే వారిని, చేయించే వారిని, జాతీయ అస్తులను ధ్వంసంచేసేవారి పట్లఅత్యంత కటినంగా ప్రవర్తించటం అవసరం. అయితే ఇలాంటివారి వాస్తవికే పరిస్థితులు, పితృతుల మధ్య వున్న సంబంధాలలో మానవతాభావం సంస్కారైనా కనబడదు. ప్రజలు దారిద్ర్యం, బాధలతో పరితపిస్తున్నారు. ప్రభుత్వంవారికి విముక్తిని చూపించటం లేదు సరికదా మానవతనకైనా సానుభూతిని ప్రదర్శించటంలేదు. పరిపాలనా యంత్రాంగం బ్రష్టుపట్టిందనైన పరిపాలనలో వున్నది. ప్రజల కష్టాలపట్ల పరిపాలనా యంత్రాంగం చూపించే కుటుంగిట్టిన దోరణికూడా తుదిరూపంలోనే వుంటున్నది. పరిపాలనా యంత్రాంగం ఎక్కడైతే ఎక్కువగా ప్రజాజీవనం పైన ఆధారపడివున్నదో అక్కడే అది అత్యంత కర్కశంగా ప్రవర్తిస్తున్నది. చిట్టచివరి లోపాలు పరుచుకున్న ప్రజల పట్ల ప్రభుత్వ కార్యాలయాల్లో కైత్యేస్థేపట్ల, బస్సు స్టాండులు, తపాలా కార్యాలయాలు, ఆస్పత్రుల్లో, తపాలా వ్యవస్థలోనూ సైతం మొరటుగా ప్రవర్తిస్తున్నదు. ఈ విధంగా ప్రవర్తిస్తే ఎవరైనా దుష్ఫలితాలకు దిగకుండా వుండలేరు.

ఇది బస్సులకు తగులబెట్టిన వారిని, రైలు పట్టాలను తొలగించిన వారిని సమర్థించటం కాదు. అసలు వారిని ఎవరూ సమర్థించరు. కావాలని దుష్ప్రవర్తనచేసే వారిని, చేయించే వారిని, జాతీయ అస్తులను ధ్వంసంచేసేవారి

శ్రీ ఇంద్రజిత్ పోత్రో

పట్లఅత్యంత కటినంగా ప్రవర్తించటం అవసరం. అయితే ఇటువంటి పరిస్థితులు ఎలా ఏర్పడుతున్నవి? ఎవరు ఏర్పరుస్తున్నారు? ఇటువంటి పరిస్థితులు ఏర్పడకుండా ఎలా నివారించగలం? ఇవి ఎవరి బాధ్యతలు? ఇవి ఎవరి బాధ్యతలు? ఇవి ఎవరి బాధ్యతలు

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, మార్చి 21 కి ఐం ప్రకాశ్‌రాం అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	
2. చస్తి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	
4. పసుపు	110—125
5. కందులు	83—91
6. ఎర్రకందులు (చిన్నవి)	75—78
7. పెసలు	95—96
8. మినుములు	81—83.50
9. లంకలు	
10. శనగలు	118—120
11. ఉలవలు	68—70
12. బెల్లము	38—48
13. మిర్చి	250—305
14. చింతపండు	105—166
15. ఉల్లిగడ్డ	18—23
16. గోధుమలు	128—130
17. ఎర్ర గోధుమలు	116—120
18. పుక్క గోధుమలు	115—120
19. కుసుమలు	105—110
20. నువ్వులు	160—185
21. ఇలాతి పలుకుచిన్నది	120—148
22. ఇలాతిపలుకు పెద్దది	189—193
23. ఆముదాలు	124—126
24. ప్రత్తి గింజలు	65—70
25. మంచినూనె	
26. పెద్ద కందిపప్పు	110—111
27. చిన్న కంది పప్పు	95—98
28. మినపప్పు	103—105
29. పెసరపప్పు	124—126
30. శనగపప్పు	
31. సిరిశనగపప్పు	98—103
32. లంకపప్పు	
33. ధనియాలు	230—245
34. ఇలాతికాయ	115—125

వెండి మార్కెట్

హైదరాబాద్, మార్చి 21 : ముద్రా రామప్పగారి రంగయ్య, వెండి బంగారం వరుకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాద్, ఫోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 360-00
2. వెండి 10 గ్రాములు రు 3-70

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, మార్చి 21 : విజయవాడ రీజనల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు 19—3—66 వారు అందజేసిన ఉత్పత్తి దారులనుండి కొనుగోలుచేయు టోకుధరలు (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220పౌండ్ల తూనులు).

వ్యాం

నంబరు :	75 కి.	100 కి
విజయవాడ	రు. 35.25	47.00
కాకినాడ	35.25	4[illegible].00
చిత్తూరు	—	—
అక్కుళ్లు :		
విజయవాడ	29.25	39.00
తాడేపల్లిగూడెం	29.25	39.00
కాకినాడ	2[illegible].2[illegible]	3[illegible].00
ఆముదాలవలస	29.25	39.00
వన్నెకృష్ణ కాటుకలు		
తాడేపల్లిగూడెం	32.25	43.00
వన్నెలు :		
ఆముదాలవలస	32.25	43.00
మొలకొలుకులు :		
నెల్లూరు	35.25	47.00

మిల్లుబియ్యం

నంబర్లు :		100 కి
విజయవాడ		76.02
కాకినాడ		76.02
అక్కుళ్లు :		
విజయవాడ		63.45
తాడేపల్లిగూడెం		63.45
కాకినాడ		63.45
ఆముదాలవలస		63.45
వన్నెకృష్ణ కాటుకలు :		
తాడేపల్లి గూడెం		69.73
నంబర్లు చిత్తూరు		—
వన్నెలు : ఆముదాలవలస		69.73
మొలకొలుకులు : నెల్లూరు		76.02

వేరుశనగ

కాయలు : విజయవాడ		123.91
నంద్యాల		133.50
ఆదోని		131.87
విజయనగరం		12[illegible].6[illegible]
పప్పు : విజయవాడ		181.25
నంద్యాల		181.00
ఆదోని		175.30
విజయనగరం		18[illegible].00
నూనె : విజయవాడ		366.00
నంద్యాల		357.50
ఆదోని		363.00
విజయనగరం		373.33

ధరాలు

[illegible]ములు విజయవాడ		7[illegible].50
గుంటూరు		75.00
ఆముదాలవలస		—
[illegible]నుములు విజయవాడ		70.00
గుంటూరు		73.00
ముదాలవలస		63.00
పెసలు : విజయవాడ	పాత :	8[illegible].00
	కొత్త	8[illegible].00
గుంటూరు		84.00
ఆముదాలవలస		83.00
శనగలు విజయవాడ		121.11

జొన్నలు

అనంతపురం	తెల్ల	—
నంద్యాల	పచ్చ	50.10

బెల్లం

హిందూపురం	మొదటిరకం	86.50

"సంప్రదాయాన్ని గుర్తించి దేశభక్తితో వ్యవహరించాలి"

విద్యార్థులకు కేంద్ర మంత్రులు సంజీవయ్య, రఘురామయ్య హితవు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 21 :

"విద్యార్థులు తమకుగల అపారమైన శక్తిని గుర్తు ఎరగాలి. విద్యార్థులు దేశభక్తి, త్యాగశక్తి ప్రజాసేవయందు ఆసక్తిగల వ్యక్తులుగా వర్ధిల్లాలి మనదేశ సౌన్నత్యాన్ని, సంప్రదాయాన్ని గ్రహించి భారతదేశ స్వాతంత్ర్యాన్ని సంస్కృతిని ప్రపంచ నలుదిక్కులవాటి, జాతీయ జండా రక్షణకు ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉండాలి" అని భారత ప్రభుత్వ పరిశ్రమల శాఖామంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య విద్యార్థులకు సలహా ఇచ్చారు.

నిన్న సాయంత్రం జూబిలీ హాలులో ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల సంగీత, నృత్యనాటక పోటీలు నిర్వహించి, అందువల్ల వచ్చిన మొత్తాన్ని దేశరక్షణ నిధికి సమర్పించిన సందర్భంగా ప్రదర్శించిన ప్రతిభ సంచికను ఆవిష్కరిస్తూ శ్రీ సంజీవయ్య పైవిధంగా అన్నారు :

కేంద్ర ప్రభుత్వ సాంకేతిక అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య యీ సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ సంజీవయ్య మాట్లాడుతూ, పౌర తంత్రత్వంతో అనేక సంవత్సరాలుగా క్రుంగి అవస్థలు పడుతున్న దేశానికి గాంధి మహాత్ముడు, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, ప్రకాశం, నాగేశ్వరరావు వంటి ఎందరో మహాను భావులు అపార త్యాగాలు చేసి దేశానికి "స్వరాజ్యం తెచ్చారని," అట్టి కష్టాలమైన ప్రజా ప్రదమైన స్వరాజ్యాన్ని యూతరం యువకులు రక్షించుకొని దాని కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధం గావాలన్నారు. విద్యార్థులు హానుమంతుని వలె తమ శక్తిని తాము గుర్తెరుగని వారనీ, భారతదేశంలో స్వరాజ్యం వచ్చాక సాధించిన ప్రగతి ప్రశంసనీయమనీ, చైనా, పాకిస్తాన్ దేశాలు మన స్వరాజ్యాన్ని హరించడానికి చేసిన దండయాత్రలో భారత సైన్యము, భారత ప్రజలు ప్రదర్శించిన అద్భుత త్యాగం, ధైర్యం చిరస్థాయిగా ఉండ గలవన్నారు.

విద్యార్థులు తమ కళలను ప్రదర్శించి దానివల్ల వచ్చిన మొత్తాన్ని సందర్భాన్నైనా, వేయిన ఉదిత భక్తితో దేశ రక్షణను సమర్పించడం గొప్పపని అన్నారు.

పూర్వం కృష్ణదేవరాయాది ప్రభువులు కవులను, పండితులను ఎంతో పోషించి, భారతీయ సంస్కృతిని రక్షించారనీ, ప్రజా రాజ్యంలో అట్టి కవులు, పండితులను కళాకారులను, శిల్పులను పోషించే భారం ప్రజలపై ఉన్నదనీ శ్రీ సంజీవయ్య తెలిపారు. విద్యార్థులు పేటికాలర రక్షణం వంటి వారనీ, అవకాశమనే సూర్యరశ్మి ఆ విద్యార్థులపై ప్రసరించినప్పుడు వారి ప్రతిభ ఆగుతుకు వెల్లడి కాగలదన్నారు. దేశ అవసరాన్ని, సంప్రదాయాన్ని దృష్టిలో ఉంచుకుని దేశభక్తితో పట్టుదలతో విద్యార్థులు ముందంజ వేస్తే వారు సాధించ లేనిది లేదన్నారు.

శ్రీ కొత్త రఘురామయ్య ప్రసంగిస్తూ, ప్రజా రాజ్యంలో అందరికీ సమానావకాశం ఉండాలనీ, అప్పుడే ప్రజారాజ్యం సరిగా వర్ధిల్ల గలదనీ చెప్పారు.

మన దేశానికి చుట్టు పట్ల ఉన్న దేశాలలో ప్రజాస్వామ్యానికి ముప్పు వచ్చిందనీ, మన దేశంలో కూడా అట్టి భయాలు గోచరిస్తున్నాయనీ, ప్రజాస్వామ్యం దెబ్బతినకుండా ప్రజాస్వామ్యాన్ని, ప్రజా సామ్యపట్టుదలను, నిలబెట్టడానికి కృషి చేయాలని కోరారు.

శ్రీ కొండా లక్ష్మణ్ ప్రభృతులు విద్యార్థుల కర్తవ్యాన్ని గూర్చి మాట్లాడారు.

—o:o—

ఉత్తర వియత్నాంకు సోవియట్ సహాయం

చైనా భూభాగంమీదుగా వెళ్ళే సరఫరాలకు అవరోధం

మాస్కో, మార్చి 21: ఉత్తరవియత్నాంకు సోవియట్ సహాయం సరఫరాకుటకు అవరోధం కల్పించటానికి చైనా తిరిగి యత్నించినట్లు దవుత్యవర్గాలద్వారా తెలిసింది.

సోవియట్ సరఫరాల చైనాలోని ప్రధాన రైల్వే జంక్షన్‌లో నిలిచిపోయినవని ఆ వార్త పేర్కొంటున్నది. గత సంవత్సరం కూడా ఇట్టివార్తలుకొన్ని బయటపడినవి.

భూమార్గంద్వారా వియత్నాంకు రష్యా సరఫరాలు అందటాన్ని కష్టసాధ్యం చేయాలని చైనా ఉద్దేశిస్తున్నట్లు కనిపిస్తున్నది. రష్యా అప్పుడు సముద్రమార్గాన్ని అనుసరించటం, తత్ఫలితంగా అమెరికాతో మర్షణ పడబానికి దారితీయగలదని వారు పేర్కొంటున్నారు. అయితే సోవియట్ ప్రభుత్వవర్గాలవారు ఈ వార్తలను ధృవీకరించడంలేదు.

—o:o—

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ పరీక్షలు

టైమ్ టేబుల్స్ మార్పు : రిజిస్ట్రార్ ప్రకటన

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, మార్చి 21: ఈ నెల 28 తేదీన పని చేయబోవు కార్యక్రమాన్ని అమలు జరుపుతామని ఎన్. జి. ఓ. లు నోటీసు జారీ చేసిన దృష్ట్యా, ఆలోచన ప్రారంభమయ్యే కొన్ని విశ్వ విద్యాలయ పరీక్షల "టైమ్ టేబుల్స్" మార్చడమైనది అని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ వ్రాస్తున్నారు.

మార్చబడిన టైమ్‌టేబుల్స్ ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు పంపడమైనదనీ ఎన్. జి. ఓ. ల సమ్మె జరిగినా మార్చబడిన టైమ్‌టేబుల్స్ ప్రకారమే పరీక్షలు జరుపబడుతవని రిజిస్ట్రార్ తెలియజేస్తున్నారు.

బస్సు ప్రమాదంలో బాలుని దుర్మరణం

తాడేపల్లిగూడెం, మార్చి 21: ఇక్కడికి ఏడుమైళ్ళ దూరంలోని దువ్వ గ్రామంవద్ద ఆర్. టి. సి. బస్సు ప్రమాదానికి ఒక బాలుడు గురిఅయ్యాడు. ఇతనిని ఆసుపత్రిలో చేర్చారు; కాని అక్కడ చనిపోయాడు.



విజయవాడ మెయిన్ రోడ్డులో కాలుష్యభూయిష్టంగా మారిన సిటీ బస్సు స్టాండు.

'విద్య మానవునికి పరిపూర్ణత చేకూర్చాలి'

పిలానీసభలో కేంద్రమంత్రి చాగ్లా అభిభాషణ

పిలానీ, మార్చి 21 :

విద్యలనేది పరిపూర్ణ మానవుని రూపొందించాలిగాని సంకుచిత స్వభావంగలవారిని తయారు చేయరాదని, అలాగే శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు మానవతా శాస్త్రం గురించి తెలుసుకోవాలని కేంద్ర విద్యాశాఖామంత్రి శ్రీ ఎం సి చాగ్లా నిన్న ఇక్కడి తెలిపారు

బిర్లా సాంకేతిక, శాస్త్రీయ పరిశోధన సంస్థ ద్వితీయ స్మారకోత్సవంలో శ్రీ చాగ్లా ప్రసంగిస్తూ, దేశంలో పేదరికాన్ని సంతృప్తికరమైన స్థాయివరకైనా జీవనప్రమాణం మెరుగు పడేవిధంగా నిర్మూలించాలంటే ప్రస్తుత సాంకేతిక విప్లవంలో భారతదేశం ఏ మాత్రం వెనుకబడరాదని అన్నారు.

సాంతయంత్రాలను పరికరాలను రూపొందించుకొనడానికి, స్వయం సమృద్ధిని సాధించుకొవడానికి ఎలిగా భారత్ సొంత సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొనవలసిన అవసరం ఉన్నదని ఆయన చెప్పారు.

జపాన్ ముడిపదార్థములను విరివిగా ఉపయోగించుకొనాలని, దిగుమతులకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని ఆయన సూచించారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఒక సందేశాన్ని పంపుతూ కొత్త దృక్పథం అవసరమని, ఈ సం. లో శిక్షణ పొందిన వారు తమ పరిజ్ఞానాన్ని దేశ సేవకు వినియోగించగలరని ఆశిస్తున్నామని పేర్కొన్నారు

—o:o—

మహారాష్ట్ర ముఖ్యమంత్రి పుత్రుని సాహసకృత్యం

బొంబాయి, మార్చి 20: మహారాష్ట్ర ముఖ్యమంత్రి పుత్రుడు అవినాశ్ నాటకరంగంలోని నాయకునివలె సముద్రంలో సాహసంగా యీదు, ప్రమాదంలోవున్న ఒక కుర్రవానిని రక్షించిన విషయం వెల్లడయింది

అవినాశ్ బీచ్‌కి సముద్రంలో ఈత కొట్టాలనే ఉద్దేశంతో పొద్దున 11 గం.లకు కొందరు స్నేహితులతో వెళ్లాడు. అప్పుడు సముద్రంలో చాలా దూరంగా ఒక కుర్రవాడు రక్షించమని అరుస్తూ అపాయస్థితిలో ఉండటం అతని కంటపడింది.

వెంటనే 14 ఏళ్ల వాడైన అవినాశ్ సముద్రంలోకి ఒక్క ఉదుటున దూకి, యీదుకుంటూ ఆ కుర్రవానిని చాకేసు కుని ఒడ్డుకు చేర్చాడు. ఆ తర్వాత చడీ చప్పుడు లేకుండా, అక్కడి నుంచి అవినాశ్ ఇంటిదారి పట్టాడు. కాని అవినాశ్ తమ్ముడు అన్న సాహసకృత్యం గురించి తల్లిదెబ్బలో పూదాడు అనుకోకుండా తండ్రి వచ్చి తమ్ము మెచ్చుకున్నప్పుడు, అవినాశ్ ఆనందానికి అవధిలేక పోయింది.

ఆర్థిక మంత్రితో రంగా సల్లాపం

న్యూఢిల్లీ, మార్చి 21 : కేంద్ర బడ్జెట్టుపై శుక్రవారం లోకసభ సాధారణ చర్చలో ప్రణాళికా సంఘాన్ని సమర్థించే ప్రయత్నంలో ఆర్థికమంత్రి శ్రీ శచీంద్ర చౌధురి, స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి. రంగాల మధ్య సరస శృంగార వాగ్వివాదాలు జరిగాయి.

చౌధురి : మీ విమర్శల ప్రకారం చూస్తే ప్రణాళికా సంఘాన్ని వృద్ధి పనితాపుండలితో పోల్చడం జరిగినట్లు తోస్తున్నది.

రంగా : వాళ్ళేగా మీ యజమానులు....

చౌధురి : సంతోషం. ఇంకా సయం. కే యేమీ అ లేదు.

రంగా వాళ్ళు వినిపించలేదు. కాని చౌధురి ఇలా అన్నారు :

"ఒకవేళ వేరే విషయం ఉంటే ఆ విషయం రహస్యంగా మాత్రం ఉంచ ం."

రంగా : పన్నులు తగ్గాలని కోర్టుల్లో వాదించిన మీరు ఇక్కడ కోర్చి పన్నులు ఇంకా పెంచారు.

చౌధురి : ఆ వాదన వా స్తీడరు ఫీజుకోసమే. ఇక్కడ చేసేపని జాతి కోసం. వెనుకటికి ఒక రాజుగారు అస్థాన గాయకుడిని పాడిందే పాడుతున్నందుకు తిముక్కున్నేవారట. ఆ పాడిన వాడు డబ్బు కోసమే. కాని నిజ యువ అసంతోష్టాపోలో పాడిన పాటలు వేరుగా ఉండేవి. పన్ను ఆస్థాన గాయకునిగా జమ కట్టండి.

రంగా : (కాంగ్రెసు సభ్యుల వైపు తిరిగి) ఇంకేం మీరు భాగానే డబ్బు చేసుకున్నారు. ఇప్పుడు మాత్రం ఇక్కడ ఈ ప్రజలందరి కోసం పాటుపడుతున్నారు.

వాగ్వివాదాన్ని శ్రీ చౌధురి కొనసాగనిచ్చారు కాని తమతో పరిహాసం లాడిన వారి పట్ల మాత్రం ఘాటుగానే వ్యవహరించారు.

"ఎవరినయినా నేను నొప్పించి ఉంటే క్షమించండి. అందరి పట్ల నాకు గౌరవం ఉన్నది. కాని వాదనకొస్తే మటుకు ఎవరినీ వదలిపెట్టను." అంటూ ముగించారు.

లక్నో, మార్చి 21: నేపాల్ మంత్రిమండలి అధ్యక్షుడు డాక్టర్ తులసీగిరి నేడు అఖిల భారత మిర్‌అవాజిమాకి ప్రారంభోత్సవం జరిపారు..

ప్రఖ్యాత ఉర్దూ కవి తఖిమీర్ జీవితం, రచనలపై ఈసంస్థ పరిశోధనజరుపుతుంది.

విశ్వవిద్యాలయాల స్వతంత్ర ప్రతిపత్తి

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి అంతర విశ్వవిద్యాలయబోర్డు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 19 : విశ్వవిద్యాలయాల స్వతంత్ర ప్రతిపత్తి పరిరక్షణ ముఖ్యమనీ కోరే విజ్ఞాపనా పత్రమును భారత—సింహళ అంతర విశ్వవిద్యాలయ బోర్డు తరపున ఒక రాయబార వర్గమువారు నిన్న ప్రధానమంత్రి ఇందిరాగాంధికి సమర్పించారు.

ఈ రాయబార వర్గములో డా. సి. పి. రామస్వామిఅయ్యర్, డా. జి. డి. దేశాయ్, డా. ఎ. ఎల్. మొదలియార్, డా. ఛాగ్లా, డా. డి. ఎస్. రెడ్డి, అంతర విశ్వవిద్యాలయ బోర్డు కార్యదర్శి డా. ఆర్. కోసంగ్ మొదలగు వారున్నారు.

విజ్ఞాపనపత్రంలో యిలా పేర్కొన్నారు : "రాష్ట్ర శాసన సభలు మన విశ్వవిద్యాలయ చట్టాలను చాలా సవరణలు చేసిన పరిణామం విశ్వవిద్యాలయాల స్వతంత్ర ప్రతిపత్తి సమస్యకై తీసి వచ్చింది. విశ్వవిద్యాలయాలు పవర్ఫుల వంతంగా పని చేసేందుకు ప్రయోజకంగా కొన్ని సవరణలు విశ్వవిద్యాలయాల స్వతంత్ర ప్రతిపత్తికి భంగకరంగా ఉంటాయనే భావము వ్యాపించింది. ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్ర శాసనసభలు చేసిన సవరణలే ఇందుకు ఉదాహరణలు.

గత కొన్ని సంవత్సరాలుగా విశ్వవిద్యాలయ చట్టాలు లోపభూయిష్టంగా పరిణమించబడినవి. విద్య సంబంధమైన కారణాల ప్రాతిపదికగా కన్న, తగిన యితర కారణాల ప్రాతిపదికగా గాని యీ సవరణలు జరుగలేదు.

సమానా చట్టం కమిటీ పరిశీలన దృష్ట్యా కొన్ని విశ్వవిద్యాలయ చట్టాలను యిప్పుడు సవరించడం అవసరం.

విశ్వవిద్యాలయాల స్వతంత్ర ప్రతిపత్తి నుండి కొన్ని హక్కులను తొలగించేటానికి ఉన్న కొన్ని నిబంధనలను తొలగించేందుకు అధికారులలో ఉన్నవారు సమాయపడరని. తొలగించవలసిన నిబంధనలు : (1) బయటి అధికారి నివారణానంతరం ఉపాధ్యక్షుని తొలగించేందుకు వీలు కల్పించే నిబంధన. (2) బయటి అధికారి విశ్వవిద్యాలయానికి ఆదేశాలను జారీ చేసేందుకు వీలు కల్పించే నిబంధన. (3) వైస్ ఛాన్సిలర్ ప్రో వైస్ఛాన్సిలర్లుగా మంత్రుల నియామకాని నుద్దేశించిన నిబంధన. (4) ఉపాధ్యక్షుని సంప్రదించకుండానే ప్రో—వైస్ ఛాన్సిలర్ల నియామకాని కుద్దేశించిన నిబంధన.

రాయబార వర్గమువారు విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లాను కూడా కలుసుకున్నారు.

హిందూస్థాన్ లివర్ లిమిటెడ్

1965 లో వ్యాపారంలో 15.5% వృద్ధి

బొంబాయి, మార్చి 20: 1965 డిసెంబరు 31 తో అంతమైన సంవత్సరంలో హిందూస్థాన్‌లివర్ లిమిటెడ్‌వారి వ్యాపారం 1964లోకన్నా 15.5శాతం అధికం అయింది. రు. 61.87 కోట్లుండి రు. 71.48 కోట్లు అయింది. ఈ రు. 9.61 కోట్ల పెరుగుదల కంపెనీ ఉత్పత్తులు అన్నింటిపై వ్యాపించివుంది.

వంట నూనెలు, తత్సంబంధమైన వస్తువుల విగుమతులపై 1965 సంవత్సరం లంతా ప్రభుత్వ నిర్బంధాలు ఉన్నప్పటికీ కంపెనీ రు. 137 లక్షల ఎగుమతి వ్యాపారం చేయగలిగినట్లు, ప్రస్తుతమంగా దక్షిణ 'నాన్‌సోప్‌డిటర్జెంట్'లను ఎగుమతి చేయడం విశేషమని నివేదికలో హిందూస్థాన్ లివర్ లిమిటెడ్ బోర్డు ప్రకటించింది.

ఖర్చులు పెరిగినప్పటికీ వస్తువులకు తోడు లాభం రు. 437లక్షలు, నికరలాభం రు.177 లక్షలు తేలింది. 1964 లో నికరలాభం 164 లక్షలు.

కంపెనీ గత అక్టోబరులో ఇ. 8,24,36,000 (అక్టోబరులోవాటాలు జారీ చేయుటకు పూర్వం) ఈక్విటీ షేరుపై 1964 లో ఎలాగే వాటాకు రెండు పైసలు చొప్పున డివిడెండు క్రింద చెల్లించారు. ఇప్పుడు రు. 9,14,18,910 మూలధనంపైన అంది డివిడెండు క్రింద వాటాకు 80 పైసలు డివిడెండుకు వార్షిక సమావేశానికి సిఫార్సు చేయాలని డైరెక్టర్లు నిర్ణయించారు. 1965 లో డివిడెండు క్రింద రు. 1,22,59,673 లు అవుతుంది.

పాఠశాలలలో రాత్రి తరగతులు

కర్నూలు, మార్చి 21: కర్నూలు జిల్లాలో నవ్వజూపనుండి నాలుగు పరిషత్ హైస్కూళ్లలో రాత్రి తరగతులను ప్రారంభించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నవని జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి చెప్పారు.

ముద్రణకర్తలు కావలెను

1966 జూలై నుండి ప్రారంభమగు హైదరాబాద్ టెలిఫోన్ డైరెక్టరీ యొక్క మూడు యిమ్యాలను ముద్రించుటకుగాను టెండర్లు - 4-1966 తేది ఉదయం 11 గంటలవరకు అనుభవంగల ముద్రణకర్తలనుండి టెండరు ఆహ్వానించబడినవి. టెండరు ఫారములు, ఇతర వివరములు (శ్రీ ఎ. వి. రాయుడు, డివిజన్ ఇంజినీర్ (P) టెలిఫోన్ డిస్ట్రిక్ట్, హైదరాబాద్—33వారినుండి పొందవలెను. ఇందుకుగాను సెట్టు ఒకటికి రు. 2/- అమౌంటు డ్రాఫ్టుద్వారా డిస్ట్రిక్ట్ మేనేజర్, టెలిఫోన్స్, హైదరాబాద్—33 వారికి చెల్లించవలెను. డైరెక్టరీ 25,000 కాపీలు కలిగియుండును. టెండరు నిబంధనలు ప్రచురించబడినవి. DA-6(670)/65

* * ఆకాశవాణి * *

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7. ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.

బుధవారం, మార్చి 23

హైదరాబాద్ -ఎ

(405.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి : మహాభారతం 7.15 యుగళగీతాలు 7.30 వాద్య సంగీతం 7.45 వ్యవసాయదర్శన్ 8.15 ఉగాది పాటలు 8.30 వాద్యగోష్ఠి 9.00 కవి సమ్మేళనం .

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం 2.00 బి వరకు 2.20 హసన్‌మహమూద్ 3.00 మహాంధ్ర విభవము .

సా. 5.30 పంచాంగశ్రవణం 6.15 ప్రాంతీయవార్తలు 6.30 వ్యావసాయిక విషయాలు 7.15 దీక్ష 7.25 ముఖ్య ప్రకటనలు 8.00 నాటిక 8.30 ప్రసంగం (హిందీ) 8.45 సుగంధసంగీత్ 9.30 రేడియోనాటిక సప్తాహం. 10.35 జనగణమన.

హైదరాబాద్ -బి

కడప (333.3 మీ)
విశాఖపట్నం (322.6 మీ)

సా. 5.30 నుండి రా. 9.30 వరకు

(89.42 మీ)

ఉ. 6.30 ఎ వరకు 8.00 ఎ వరకు .

మ. 12.30 ఎ వరకు 2.01 గానసుధ 3.00 ఎ వరకు.

సా. 5.30 ఎ వరకు 7.15 ఎ వరకు 9.30 ఎ వరకు 10.35 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 లలితసంగీతం 7.30 సంగీతశిక్షణ 7.45 ఉగాది పాటలు 8.30 హైదరాబాద్ వరకు 9.00 ఉగాది కవి సమ్మేళనము .

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం 2.00 ఉగాది చొప్పుమర్లు 3.00 మహాంధ్ర విభవము.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలితసంగీతం 6.05 వాద్యబృందం 6.25 ప్రస్తుతాంశం 7.15 దీక్ష 7.25 ముఖ్య ప్రకటనలు 7.30 ప్రసంగం 7.45 లలిత సంగీతం 8.00 ధాన్యకటకం 8.30 చిత్రతరంగి 9.30 నాటకసప్తాహం "జగన్నాథ" 10.35 జనగణమన.

మద్రాస్ -ఎ

(416.7 మీ)

ఉ 6.00 వందేమాతరం 6.05 వి. రామచంద్రన్ 6.45 తుదిప్పాడల్‌గల్ 7.00 వాద్యసంగీతం 7.30 సంగీతామృతం 8.15 శాస్త్రీయసంగీతం 9.00 చిత్రగానం 9.30 మరైక్కుడివైద్యనాథన్ 10.00 వి. రామచంద్రన్ 10.30 మధుర గీతం

మ 12.00 కార్మికులకార్యక్రమము 12.30 మరైక్కుడి వైద్యనాథన్ 1.00 పెల్లంలేగం 1.40 వాద్యగోష్ఠి .

సా. 5.30 పమొటిన్ 6.15 పెయిడి కురిప్పుంగల్ 6.20 గీతమంజరి 7.00 చిత్రగానం 7.30 వ్యవసాయదారులకు 8.00 నాటిక 8.30 శ్రోతలు కోరిన పాటలు 9.15 ప్రసంగం 9.30 సర్దార్ భగత్‌సింగ్ 10.00 తంజైవేదనాయకశాస్త్రి కృతులు 10.30 చిత్రగానం 12.00 జనగణమన.

మద్రాస్ -బి

(211.3 మీ)

ఉ. 6.00 ఎ వరకు 7.15 సంగీతమంజరి 7.30 ఎ వరకు 8.15 వానంతి 8.45 ఆట విడుపు .

మ. 12.00 ఎ వరకు 12.30 మహిళా మండలి 1.00 పాశ్చాత్యసంగీతం 2.00 శ్రీ పద్మావతీశ్రీనివాసకల్యాణము .

సా. 5.30 పాశ్చాత్యసంగీతం 6.05 ఎ వరకు 6.20 వాణిజ్యవార్తలు 6.40 పమొటిన్ 7.15 చిత్రగానం 7.30 "ప్రమీలార్జునీయం" 8.30 వాద్యగోష్ఠి 9.45 ఎ వరకు 10.35 జనగణమన.

హెర్క్యులిస్

సైకిల్‌కంటె ఎక్కువైనది—
జీవితకాలపు నేస్తము

ప్రొప్రయిటర్స్ :
ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్, ఇండియా లిమిటెడ్, మద్రాస్.

పదవీ విరమణ ప్రమోషనులకు తగిన అర్హులే వారు, హెర్క్యులిస్ వారి స్వంతదారుడుకూడా ఇన్ని సంవత్సరాలు క్రమకోర్చి పనిచేసినందుకు. మీకు హెర్క్యులిస్ కొన్నారంటే అది మీ నిత్యజీవితపు భాగస్వామి అయిపోతుంది. ఏళ్ల గడిచిపోతూన్న కొద్దీ జీవితంలో పరిస్థితులు మారిపోతాయి....ఉద్యోగంలో అభివృద్ధులు లభిస్తాయి... మీ పిల్లలు పెరిగి పెద్దవారౌతారు పెళ్లి చేసుకొని వేరేచోట కాపురం పెడతారు. కాని మీ హెర్క్యులిస్ ఎప్పుడూ మీదగ్గరే ఉంచి పరిస్థితులలోనే ఉంటుంది.

టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా. అంతర్జాతీయ. మద్రాసు-5.

అనుమతి పొందినవారు : • రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు. ఎవ్ రి హెర్క్యులిస్ సైకిల్ & మోటార్ కం. లిమిటెడ్, U K

చిత్తూరు జిల్లాకు తక్షణం ఆహారధాన్యాల సరఫరా

ప్రభుత్వానికి జిల్లాపరిషత్ అధ్యక్షుని విజ్ఞప్తి

మదనపల్లి, మార్చి 20: చిత్తూరు జిల్లాకు తక్షణం కనీసం పదివేల టన్నుల ఆహారధాన్యాలుసరఫరా చేయాలని ప్రభుత్వానికి జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ టి. ఎస్. నాగిరెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు..

జిల్లాలోని ఆహార పరిస్థితిని గురించి తీవ్రమైన ఆందోళనను వ్యక్తం చేస్తూ ఆయన క్రింది విధంగా ప్రకటిస్తున్నారు:

"జిల్లా అంతటా కొనసాగుతున్న తీవ్రంగా కన్పిస్తున్నవి. రైతులవద్ద సెలవుగా ఉండిగింజలు లేవు. ప్రభుత్వం ఈ జిల్లాకు నెలకు కేటాయించివున్న మూడువేల టన్నుల ఆహారధాన్యాలు కూడా గతమాసం నుండి నేటివరకూ అందలేదు. ఈ పరిస్థితిలో ప్రభుత్వం తక్షణం గతమాసం, ఈ మాసం కేటాయింపులు జిల్లా కార్డుదారులకు ప్రతి మాసం ఏమివేల టన్నుల చొప్పున ధాన్యాన్ని అందించాలని కోరుతున్నాను. ఈ నెలలో ఉగాది పండుగ వస్తున్నందున ప్రత్యేకించి బియ్యం అవసరం ఎంతగా ఉన్నదో ప్రభుత్వమునకు విదితమే. కాబట్టి వీలైనంత తక్కువ కాలంలో కనీసం పదివేల టన్నులైనా జిల్లాకు తక్షణం తరలించాలని విజ్ఞప్తి చేస్తున్నాను".

ఘనా పైదాడికి గినీ సేనల సన్నాహాలు

ఎన్‌క్రూమా ప్రభుత్వ పునరుద్ధరణకు బలప్రయోగం జరిగే అవకాశం

డాకర్, మార్చి 21 :

గినీ సేనలు ఐవరీకోస్టు సరిహద్దు దేశంలో తిరిగి వెడుతున్నట్లు అభిజ్ఞ వర్గాలవారు నిన్నరాత్రి ఇక్కడ తెలిపారు.

ఈ బలాలు భారీ ఎత్తున లయరు [illegible] గ్రులు సరిహద్దులో [illegible] తిరుగుతున్నట్లు కూడా వారు పేర్కొన్నారు.

[illegible] సరిహద్దులో సేనలు కేంద్రీ [illegible] మవుతున్నాయన్న వార్తలను కూడ [illegible] వారు ధృవీకరించారు.

[illegible] ఎన్‌క్రూమాను ఘనా [illegible] గా తిరిగి అధికారంలోకి తీసుకు [illegible] తాము భంగం సంకల్పించినట్లు గినీ ప్రభుత్వ నాయకులు బాహాటంగానే ప్రకటించారు.

అయితే ఘనా, గినీ భూభాగాల మధ్య ఐరోపోస్టు ఉన్నది.

ఎన్‌క్రూమాకు మద్దతు ఇవ్వటంలేదని చైనా ప్రకటన

పెకింగ్ : ఎన్‌క్రూమాను తిరిగి ఘనా ప్రభుత్వాధినేత చేసే యత్నాలకు తాము తోడ్పడటం లేదని చైనా నిన్న ప్రకటించింది.

అక్రాలోని చైనీస్ డిప్యూటీ కార్యాలయం ద్వారా ఘనా ప్రభుత్వానికి పెకింగ్ పంపిన సందేశం నిన్న ఇక్కడి "పీపుల్స్ డెయిలీ" ముఖ్య పేజీలో ప్రముఖంగా ప్రకటించారు.

చైనావట్ల ఘనా కొత్త ప్రభుత్వ చైనా ఈ రెండు లేఖలనిశితంగానిమర్శించాలు.

ఎన్‌క్రూమాకు చైనా పరిగణ అందిస్తు [illegible] కూనికి ఈ రెండు లేఖల ప్రకటన ప్రభావితమని పరిశీలకులు వ్యాఖ్యానించారు.

ఫిబ్రవరి 24న ఎన్‌క్రూమా ఇక్కడికి కన్పిన తోజనే ఘనాలో ఆయన ప్రభుత్వం కూలిపోవటానికి, గత వారాంతం వరకు కూడ చైనీస్ పత్రికలు ఆయనను "ఘనా బర్యక్టు జనే" పేర్కొంటూ వచ్చాయి.

"అసలు చైనా"

న్యూఢిల్లీ, మార్చి 20: అనాదిమంచి గతపు మైత్రి నెరపిన తమదేశమే "అసలు చైనా" అని చైనా పీపుల్స్ (పోస్టాఫీసులు చైనా) విదేశాంగమంత్రి శ్రీ సాంప్సన్ సి. షెన్ [illegible] రు. ఢిల్లీ పౌరమండలి [illegible] జరిపిన సన్మానసభలో [illegible] షెన్ పై విధంగాఅన్నారు.

[illegible] కమంత్రి శ్రీ కె. టి. [illegible] మంగళవారం ఆరంభమయే ఆసియా [illegible] రాజ్యాల ఆర్థిక వ్యవహారాల [illegible] సమావేశానికిపోజరవుటకు ఇక్కడకు [illegible]. శ్రీ షెన్ వారణాసి హిందూ విశ్వ విద్యాలయం విద్యార్థి.

అమ్మకము

పెరిలిన్—పంచ్ & షర్టుకు గుడ్డల (1.25&2.15 మీటర్లు) రెండు కలిసి శ్రీయుతెమ్ అమ్మకము ధర రు. 25 లకే ఇవ్వబడును. కాశ్మీర్ అర్ట్ బార్డరుగల పెరిలిన్ చీరలు (5 మీటర్లు) రు. 33 లకున్ను లభించును. వి. పి. పి. పార్టీ రు. 2—50 అదనం.

Arvind Agencies (T-25) Box 1408, Delhi-6 కు వ్రాయగోరడమైనది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేలం వోటీసు

1966—67 సంవత్సరములో విశాఖపట్నం పౌనుమంత జిల్లాలోవున్న ప్రభుత్వ జీడిపరములో కొబ్బరెట్ల ఫలసాయమును 1—4—1966 నుండి 28—2—67 వరకు పొందుపరుచుటకు జీడిపరము లభీనువద్ద 27—3—66 ఆదివారము మధ్యాహ్నము 3 గంటలకు బహిరంగముగా వేలమువేయబడును.

వేలము షరతులు

1. వేలము పాటలో పాల్గొనదలచినవారు రూ. 300/—(అక్షరమువీలా మూడువందల రూపాయలు) లోబంగా ధరావత్తు చెల్లించవలెను.

2. వేలముపాటలో నెగ్గినవారు ధరావత్తు పోగా పాటసొమ్ములో పాలుగడవంతు పాట అయినవెంటనే చెల్లించవలెను. మిగతా సొమ్ము మొత్తము, పాట భాగము చేసిన అర్జీదారికి అందిన నెలరోజులలోగా చెల్లించవలెను. అట్లు చెల్లించనిచో వేలపు ధరావత్తు రూ. 300/—పాట మొత్తములో చెల్లించిన భాగపు భాగమున్ను గవర్నమెంటు ఖాతాకు జమకట్టి వేయబడుగనుక ఆ వేలము పాట కూడా రద్దు చేయబడును.

3. ఏ కారణము తెలుపకయే వేలమును రద్దు చేయుటకు డైరెక్టరీకరించుటకు గవర్నమెంటు వారికి అధికారము కలదు.

4. ఇతర వివరములు, షరతులు గవర్నమెంటు డైరెక్టరీకరం ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

ఎమ్. ఎన్. ఆర్. ఆంజనేయులు,
మోపరింటెండెంట్,
గవర్నమెంటు డైరెక్టరము, విశాఖపట్నం—10.

Printed and published for Nageswara Rao Estates Private Ltd. by S. Radha Krishna at The Andhra Patrika Press, Gandhinagar, Vijayawada 3, Editor: S. Sambasiva Prasad. Phone: Vijayawada 2667, 2660.

విజయవాడ వీధుల్లో లైసెన్స్ లేకుండా తిరుగుతున్న సైకిళ్లను [illegible] కారులు వేటాడి పట్టుకుంటున్న దృశ్యం.

జకార్తాలో మరో మాజీమంత్రి అరెస్టు

సైనికకారాగారానికిసుబాంద్రియో ప్రభృతుల తరలింపు

జకార్తా, మార్చి 21 : ఇండోనేసియా నూతన మంత్రివర్గ నిర్మాణానికై సైనిక నాయకులు ఒక వైపు చర్చలు కొనసాగుతుండగా మరో వైపు మాజీ మంత్రుల అరెస్టు లింకా జరుగుతూనే ఉన్నాయి.

ఎయిర్ చైఫ్ మార్షల్, మాజీ మంత్రి సూర్యదార్మా నిర్బంధంలో ఉంచారని విశ్వసనీయ వర్గాలవారు తెలిపారు.

ఇదివరలో అరెస్టు చేసిన 15 మంది మాజీ మంత్రులను జకార్తాలోని సైనిక కారాగారానికి బదిలీ చేశారు. వారిలో విదేశాంగ మంత్రి సుబాంద్రియో కూడా ఉన్నారు. ఇదే కారాగారంలో పూర్వం దారుల్ ఇస్లాం తిరుగుబాటు దారులను నిర్బంధించారు.

సుబాంద్రియో ప్రభృతులపై వ్యాజ్య విచారణ జరగాలని విద్యార్థుల కోరుతున్నారు. కాని సైనిక నాయకులు ఎట్టి వాగ్దానం చేయలేదు. సుబాంద్రియో ప్రభృతుల పతనంపట్ల పూర్వ మాతకంగా జకార్తా విశ్వ విద్యాలయాలలో విద్యార్థులు నిన్న విందు చేసుకొన్నారు.

నూతన మంత్రివర్గ నిర్మాణంపై జనరల్ సుహార్తో నిన్న తన అనుయాయులతో రాజకీయ నాయకులతో సమాలోచనలు జరిపారు.

పూర్వం ఉన్న 100 మంది సభ్యుల మంత్రి వర్గానికి మారుగా 25 నుంచి 30 మందితో కూడిన మంత్రి వర్గాన్ని వారం రోజుల్లో ఏర్పాటు చేయ గలమని జనరల్ సుహార్తో ఆశిస్తున్నారు.

బోగోర్ కార్తా మాజీ సుల్తాన్ హామెంకుబువానో ప్రస్తుతం మంత్రి వర్గంలో ఉన్న ప్రధానిగా నియమితులు కావటం పట్ల రాజకీయ వర్గాల వారికి హర్షం కలిగింది. ఆయనకు పదవీ వ్యామోహం లేదనీ, పార్టీ రాజకీయాల పట్ల ఆసక్తి లేదని పేర్కొంటున్నారు.

డాక్టర్ సుకర్నో ప్రస్తుతం బోగోర్‌లోని తమ నివాసంలో విశ్రాంతి గైకొంటున్నారు. సుకర్నో గృహ నిర్బంధంలో ఉన్నారన్న వార్తలను అధికార వర్గాల వారు ఖండించారు. ఆయనను తొలగించే ఉద్దేశం కూడా సైన్యానికి లేదని వారు స్పష్టపరిచారు. జాతి పితృడు కావనే భయమే వారి చర్యలకి కారణమని వ్యక్తమవుతున్నది.

జీవన వ్యయం పెరుగుదల అనేది ఇండోనేసియా ప్రస్తుతసంక్షోభానికి ముఖ్య కారణం.

పాదరక్షలు, సబ్బులు, మానెలు, మందులు, బీర్ ధరల తగ్గింపునకు ప్రభుత్వం ఆదేశించినట్లు అధికార ప్రకటన పేర్కొంటున్నది.

జనరల్ సుహార్తోకు జర్నలిస్టుల మద్దతు

సుబాంద్రియో ప్రభృతుల నిర్బంధించి, కొత్త మంత్రివర్గం ఏర్పాటుకు జనరల్ సుహార్తో గైకొన్న చర్యలను ఇండోనేసియా జర్నలిస్టుల సంఘం సమర్థిస్తున్నది. జర్నలిస్టులలో కమ్యూనిస్టు వర్గాలను ఏరివేయటానికై సభ్యుల జాబితాను పరిశీలించవలసినదిగా ఈ సంఘాన్ని సైనిక ప్రభుత్వం ఆదేశించింది.

డేవిస్‌కప్ టెన్నిస్ :

ఇరాన్ జట్టుపై భారత్‌కు ఆధిక్యత

డబుల్స్‌లోకూడా లాల్, మిశ్రాల విజయం

అహ్మదాబాద్, మార్చి 21 : మార్చి నుండం డేవిస్‌కప్ టెన్నిస్ పోటీలో భారత్‌కు నిన్నటితో ఇరాన్‌పై 3—0 మ్యాచ్‌లతో ఆధిక్యత లభించింది.

డబుల్స్ పోటీలో కూడా భారతీయ జట్టు గాండ్రు ఘన విజయాన్ని సాధించారు.

భారతీయ జట్టుగాండ్రు ప్రేమ్‌జిత్ లాల్, శివప్రకాశ్ మిశ్రాలు ఇరాన్ జట్టు గాండ్రు తాఫీ అబ్బారీ, నెమత్ నెపతీలను 67 నిముషాలలో 6—2, 6—4, 6—4 గేములతో వోడించారు.

రివర్స్ సింగిల్స్‌లో కూడా భారత్ గెలిచే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

లండన్‌లో బంగారపు ట్రోఫీ అపహరణ

లండన్, మార్చి 21 : అంతర్జాతీయ ఫుట్‌బాల్ పోటీల బహుమతులలో ఎక్కువ విలువ కలిగిన మేలిమి బంగారపు ట్రోఫీని ఇక్కడి వెస్ట్ మినిస్టర్ సెంట్రల్ హాల్ నుంచి ఎవరో అపహరించారు.

ఈ ట్రోఫీ కోసమే ఈ ఏడాది వేసవిలో 15 రాజ్యాల జట్ల మధ్య ఇక్కడపోటీ జరుగనున్నది.

సెంట్రల్ హాలులో జరుగుతున్న ప్రదర్శనలో గత కొంత రోజుగా ఈ ట్రోఫీ ప్రదర్శించ బడుతోంది.

ట్రోఫీ అపహరణ సంఘటనపై స్కాట్లాండ్ యార్డ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ఈస్టుకోస్ టెన్నిస్ పోటీలు

విజయవాడ, మార్చి 21 : జంఖానా గ్రౌండ్సులో నిన్న జరిగిన తొట్టు కోస్టు టెన్నిస్‌పోటీలలో ఈ క్రింది వారు గెలుపొందారు.

పురుషుల సింగిల్స్‌లో పి. రామమోహనరావును డి. వి. ఎల్. ఎన్. మూర్తి 6—2, 6—2 గేములతోను, బి. సీతారామారావును, పి. హరగోపాల్ 6—0, 6—0 గేములతోను డాక్టర్ కె. వి. సత్యనారాయణను చిరంజీవి 6—0, 6—1 గేములతోను వోడించారు.

బి. పద్మనాభరావు, ఎం. గోపాలరావును 6—4, 6—0 గేములతోను, సుదర్శన్, ఎస్. సత్యనారాయణను 6—2, 6—2 గేములతోను ఎస్. భగవాన్‌దాస్, సి. హెచ్. నరసింహంను 6—3, 6—0 గేములతోను బి. వీరభద్రరావు, సోమయాజులను 6—1, 6—0 గేములతోను, వోడించారు.

పురుషుల డబుల్స్‌లో పి. బాలకృష్ణ డి. వి. ఎల్. ఎన్. మూర్తి కలసి డాక్టర్ రంగయ్య, సుబ్బారావులపై 6—4, 6—2 గేములతోను, బి. పద్మనాభరావు, ఎస్. వేణుగోపాల్ కలసి, చౌదరి బట్టుపై 6—2, 6—0 గేములతోను, కె. విశ్వనాథ శర్మ, ఆంజనేయులు కలసి, డాక్టర్ వి. సుబ్బారావు, సుందర్‌లాల్‌లపై 6—1, 6—2 గేముల తోను, విన్టర్, బి. శామ్యూల్‌లు కలసి, డి. భోజేశ్వరరావు, కె. రంగారావులపై 6—1, 6—4 గేములతోను గెలుపొందారు.

—:o:—

పాట్నాలో అగ్నిప్రమాదం

నాలుగు దూడల సజీవ దహనం

పాట్నా, మార్చి 21: ఇక్కడి కదమ్ కువాన్‌లోని పశువిక్రయదారులకేంద్రంలో నిన్న సంభవించిన అగ్ని ప్రమాదంలో వాలుగు దూడలు అగ్నికి ఆహుతి అయినాయి.

అగ్ని ప్రమాదం మొదట ఒక గడ్డివాము దగ్గర సంభవించింది. గాలి తీవ్రంగా ఉండడంతో మిగిలిన వాములకు కూడా మంటలు వ్యాపించాయి. అగ్నిమాపక దళంవారు రెండుగంటలసేపు మంటలతో పోరాడి వాటిని అదుపులో పెట్టారు.

ఈ అగ్ని ప్రమాదంలో నలుగురు పిల్లలు మరణించినట్లు మొదట వార్తవచ్చింది. కాని అది నిజం కాదని తర్వాత తేలింది.

—:o:—

కేరళలో రేషను

160 గ్రాములకు తిరిగి పెంపు

తిరువనంతపురం, మార్చి 20: కేరళలో బియ్యం రేషనును జనవరికి పూర్వం వున్న ప్రమాణానికి, అంటే ఒక్కొక్కరికి రోజుకు 160 గ్రాములకు నేటినుంచి తిరిగి పెంచారు. ఇంతవరకు 140 గ్రాములే యిస్తున్నారు. గోధుమ రేషను మాత్రం 140 గ్రాముల నుంచి 120 గ్రాములకు తగ్గించారు.

అంటేగోధుమలు బియ్యం రేషను రోజుకి మొత్తం 280 గ్రాములు ఒక్కొక్కరికి అభిస్తుంది. ఇది 10 ఔన్సులకు సమానం. రేషనులో నిమిత్తం లేకుండా, గోధుమలు కాక రేషను దుకాణాలలో మైదా, రవ్వ మొదలైన గోధుమ సంబంధమైన వస్తువులు కూడా లభించునని.

ఒక్కొక్కరికి రోజుకు 160 గ్రాములు అందించాలంటే మొత్తం రాష్ట్రానికి నెలకు 75 వేల టన్నుల బియ్యం కావలసివస్తుంది.

—:o:—

శరణార్థులకు, కొండ జాతివారికి కొట్లాట

ఒకరి మరణం : 10 గృహాలు దగ్ధం

షిల్లాంగ్, మార్చి 21: తూర్పుపాకిస్తాన్ నుంచి వచ్చిన శరణార్థులకు, లాలుంగ్ కొండ జాతివారిమధ్య మొన్న జరిగిన సంఘర్షణలో ఒకవ్యక్తి మరణించాడు. పెక్కుమంది గాయపడ్డారు. ఖాసీకొండల జిల్లా శివార్లలోవున్న అమ్‌జాంగ్ జెట్టీలో శిబిరంలో ఈ సంఘటన జరిగింది.

కొండజాతివారు శరణార్థులకు చెందిన నలభై గృహాలను దగ్ధం చేయటంతో పెక్కుమంది నిర్వాసితులైనారు.

భూమిని గురించి పుట్టిన ఒక తగాదా దీనికారణంగా ఈ సంఘర్షణ జరిగింది. పోలీసులను అక్కడకు పంపి పరిస్థితి తరలించారని వినిస్తోంది. [illegible] అక్కడే ఉన్నారని తెలుస్తున్నది.

భిన్న మార్గాలలో లక్ష్య సాధనకు అవకాశం

సానుభూతితో అవగాహన చేసుకోవాలని అమెరికాకు ప్రధాని ఇందిర సూచన

న్యూయార్క్, మార్చి 21: అమెరికా చేసే సహాయాన్ని, భారత్ సంతోషంతో స్వీకరిస్తుందని, అయితే ఒక లక్ష్యాన్ని విభిన్న మార్గాలలో సాధించటం సాధ్యమేనన్న సూత్రాన్ని గుర్తించి, దానిపట్ల యింతకన్నా సానుభూతి చూపటమే ఎక్కువగా కోరుతున్నానని, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

భారత్‌లోని బిర్లా పరిశ్రమల తరఫున న్యూయార్క్ టైమ్స్ పత్రికలో ప్రకటితమైన, ప్రత్యేకానుబంధానికి యిచ్చిన సందేశాలలో ప్రధాని పై విధంగా పేర్కొన్నారు. ఈ అనుబంధానికి 90 వేల డాలర్లు ఖర్చు యిందని తెలుస్తున్నది.

స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం మనిషి గౌరవాలపట్ల అధిక విశ్వాసం వున్న భారతీయులు అమెరికాతో స్నేహానికి ఎంతో ప్రాముఖ్యమిస్తున్నారని ప్రధాని తదనంతరం పేర్కొన్నారు.

ఆమె యింకా యిలా అన్నారు: "కొన్ని సందర్భాలలో వైఖరులలోనూ, మార్గాలలోనూ, ఉభయదేశాల మధ్య విభేదాలు ఉంటాయి. ఉభయదేశాల గత చరిత్రల సంప్రదాయాలు సాంఘిక, సాంస్కృతిక, ఆర్థిక పరిస్థితులలో వైవిధ్యం కల అంశాలెన్నో వున్నాయి. అదే గతంలో ఉభయ దేశాలను సన్నిహితం చేసే అంశాలు కూడా ఎన్నో ఉన్నాయి."

"మహోజ్జ్వలమైన సమాజం నిర్మించేందుకు మీరు చేస్తున్న ప్రయత్నాలను మేము ఎంతో ప్రశంసాభావంతో పరిశీలిస్తున్నాము. ధనికులు, పేదలకు మధ్య ఉన్న తారతమ్యాన్ని తగ్గించివేయాలని, అభివృద్ధి చెందిన దేశాలకు, [illegible] మధ్య [illegible] జీవన [illegible] లలో ఉన్న వ్యత్యాసమే ప్రపంచంలోని ఉద్రిక్తతకు, సంఘర్షణకు కారణమని విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలవల్ల సాధ్యమైన మంచి జీవితాన్ని మానవాళికంతటికీ లభింపజేయాలని, మేమూ, విశ్వసిస్తాన్నాము.

"గత పద్దెనిమిది సంవత్సరాల కాలంలోను, శతాబ్దాలుగా ఉన్న దారిద్ర్యంనుంచి విముక్తికోసం మేము చేసిన కృషిలో మీరు యిచ్చిన ప్రోత్సాహానికి, చేసిన సహాయానికి కృతజ్ఞులం. మా ప్రయత్నం సఫలమయ్యేందుకు మేము ఎంతగానో కోరుతున్న శాంతికోసం ఉభయులం కలిసి కృషిచేద్దాం"

న్యూయార్క్ టైమ్స్ అనుబంధంలో శ్రీమతి గాంధి సందేశంతోపాటు, శ్రీ జి. డి. బిర్లా, అమెరికన్ పారిశ్రామికవేత్తలు శ్రీయుతులు కైజార్, ఫ్రాంక్ ఆంథోనీల వ్యాసాలు ఉన్నాయి.

గ్రామ కక్షల కారణంగానే

జక్కంపూడి వద్ద బస్సుపై దాడి

ఇద్దరి మృతి : దుండగుల పరారీ

విజయవాడ, మార్చి 21: గ్రామకక్షలు, ఎన్నికల రాజకీయాలు సన్నిహిత బంధుత్వాన్ని కూడ లెక్కచేయక ఎంతటి దారుణపరిణామాలకు దారి తీస్తాయో నిన్న సాయంకాలం యిక్కడికి సుమారు 5 మైళ్ల దూరంలో వున్న జక్కంపూడి సమీపాన జరిగిన హత్యాకాండ నిరూపించింది. ఈ హత్యాకాండలో హఠాత్తుగా అక్కడి క్కడే ఒకరు మరణించారు. మరొకరు యిక్కడ ప్రభుత్వ ఆసుపత్రిలో నిన్న రాత్రి మరణించారు. మరొకరు తీవ్రగాయాలతో అందోళనకర పరిస్థితిలో ఉన్నారు. మరొకరికి కొద్దిగా గాయాలు తగిలి ఆసుపత్రిలో చేర్చబడ్డారు. చచ్చిపోయిన వారు చోడవరపు ఆదా, ప్రత్తిపాటి యువయ్య దెబ్బలు కొట్టినవారెవ్వరు కనిపించటం లేదని పరారయినట్లు తెలుస్తోంది.

నిన్న సాయంత్రం విజయవాడనుండి జక్కంపేట చేరుకోబోతున్న బస్సును జక్కంపేట యింకా సుమారు రెండు ఫర్లాంగులు ఉండగా కొందరు పొంచివుండి బస్సును చుట్టుముట్టి నానా హంగామా చేసి బస్సు ప్రయాణికులలో భయోత్పాతం కలుగచేసి బడిసెలు మొదలగు ప్రాణాపాయకరమగు ఆయుధాలతో పొడిచి కొట్టారని తెలిసింది.

ఇందుకు కారణాలు విచారించగా కొట్టిన వారు దెబ్బలు తిన్నవారు గ్రామంలో రెండు భిన్నతత్వమైన పార్టీలకు సంబంధించిన వ్యక్తులని తెలుస్తోంది. పం యతిబోర్డు వ్యవహారాలు సంబంధించిన కక్షలు యీ తగాదాలకు వెనకాలవున్న మూల కారణం అని తెలుస్తోంది.

తాలూకా పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. ప్రతాపరావు ఇన్‌స్పెక్టరు శ్రీ జగన్నాథరాజు ఆధ్వర్యాన యీ విషయం దర్యాప్తు చేస్తున్నారు. కేసు రికార్డు చేశారు. చనిపోయిన యిద్దరి శవపరీక్ష పూర్తి అయింది.

లండ్రు శ్రీ [illegible] మెడికల్ [illegible] సంఘ తృతీయ వార్షిక సభ్య సమావేశము తి. 27—3—66 ఆదివారము సగలు 2 గంటలకు రాష్ట్రసంఘ అధ్యక్షులు డా. వై. శౌరిరెడ్డిగారి అధ్యక్షతను బెజవాడ మెడికల్ అసోసియేషన్ హాలులో జరుగును

ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక పరాభవ సంవత్సర పంచాంగము వెలువడింది. వెల 75 పైసలు. బుక్‌పోస్టు ద్వారా పంపుటకు రూ. 1-10 ఆ పంపవలెను.

మేనేజర్,
ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక

పరాభవ ఉగాది సంచిక

త్రివర్ణ ముఖచిత్రము, ప్రముఖరచయితల కథలు, గేయాలు, వ్యాసాలతో ఆకర్షణీయమైన చిత్రములతో సర్వాంగ సుందరంగా వెలువడనున్నది. వెంటనే మీ ప్రతిని మా న్యూస్ ఏజెంటువద్ద రిజర్వుచేసుకొనండి.

విడి ప్రతి వెల రూ. 3/— లు.
రిజిస్టరు పోస్టు ద్వారా రూ. 4/— లు.

మేనేజరు

సమగ్ర సమన్వయత

సత్వర షేవింగు

ఎంతో పరిశుభ్రము...ఎంతో పొదుపు!



అపారమైన మంచి నుడుగు వ్యయము స్వల్పము...

ప్రణాళికా లక్ష్యాల సాధనకు చిత్తశుద్ధితో ప్రభుత్వకృషి

పరిశోధనానైపుణి పెంపునకు బహుమతులు ఏర్పాటు: కేంద్రమంత్రి సంజీవయ్య వివరణ

న్యూఢిల్లీ, మార్చి 21: సాధ్యమైనంత తక్కువకాలంలో ప్రణాళికాలక్ష్యాలు సాధించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నదని, కేంద్ర పారిశ్రామికమంత్రి శ్రీ డి. సంజీవయ్య, విన్న లకారవాణిలో ప్రసంగిస్తూ అన్నారు.

ఎంతో గొప్పవైన ప్రణాళికలు, పారిశ్రామికీకరణకై పెద్ద ఎత్తున జరుగుతున్న సన్నాహాలు, వ్యవసాయాన్ని పాత పద్ధతుల బంధనాలనుండి విడదీయటానికి చేస్తున్న కృషి ఎంతటి కృత నిశ్చయంతో పురోగమిస్తున్నవో మా తెలియచేస్తున్నవి అయిన చెప్పారు.

సత్వర పారిశ్రామికీకరణలో పరిశోధనల ప్రాముఖ్యాన్ని మరిచ్చా, భారతప్రభుత్వం 1960 లో పరిశోధనలను ప్రోత్సహించేందుకు వెంకట్రాన్ బోర్డు, శాస్త్రవేత్తలకు, ఇంజనీర్లకు, సంకేతకర్మలకు, శిల్పులకు ప్రోత్సాహమిచ్చేందుకుగాను 4 లక్షల రూపాయలు అర్థికంగా సహాయం చేసిందని 320, మందికి ఈ సహాయం లభించినదని శ్రీ సంజీవయ్య చెప్పాడాడు.

పరిశోధనైపుణిని మరింతగా ప్రోత్సహించేందుకు ఏడాదికి రెండుసార్లు పోటీపెట్టి బహుమతులు యివ్వాలని కూడా బోర్డు నిశ్చయించింది అయిన అన్నారు.

వ్యవసాయరంగంలో, మన పరిస్థితులకు అనుగుణమైన మౌలికపరిశోధనలు, మరిం అభివృద్ధి చేసుకొనవలసివున్నదని, శ్రీ సంజీవయ్య చెప్పారు.

వ్యవసాయోత్పత్తులను పెంచటానికి అవసరమైన పరికరాలు, ఎరువులు విదేశాలనుంచి పుష్కలంగా లభ్యమైనప్పటికీ, దేశాన్ని స్వయంతృప్తిపరంచేసేందుకు వాటిని దేశీయంగానే ఉత్పత్తి చేసుకొనవలసిఉన్నదని శ్రీ సంజీవయ్య చెప్పారు.

బరంపురం, మార్చి 21 : ఈ నెల 28 న రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు సమ్మెకు పిలుపునిచ్చారు. రాష్ట్ర యస్. జి. వోం సంఘం యిచ్చిన పిలుపుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖల్లోని ఉద్యోగులు సుమారు 1200 మంది వివిధ శ్రేణులకు చెందిన వారు మూకుమ్మడిగా శెలవు దరఖాస్తులపై సంతకాలు చేసినట్లు, కార్యదర్శి శ్రీ వి. వి. సోమయాజులు మా విలేకరితోచెప్పారు.

(స్వ. వి.)

రు. 27,000-లు హైర్ పర్చేస్ ఫైనాన్స్‌తో* నమ్మకమై ఫార్గో కొనండి 29 సులభ మాసవారీ వాయిదాలలో దానిని చెల్లించండి

త్వరత్వరగా బట్వాడాలు చేయడానికి ఫార్గో అతర్మమైనది. దీనిని ఎక్కువగా కొనివినిధి ప్రదేశాలలో ఉపయోగించుకోడానికి అనువుగా ఇది నవీనమైన ధరకు లభిస్తుంది.

ఫార్గో నమ్మకమైన దయదానికి 6 కారణాలు: దిట్టమైన ధానిన్ చట్రము, రోడ్డు మరియు లోడ్ పాకురుగు శబ్దకొని మంచిపే రోడు నివ్వడానికి రాక్‌టెల్ స్టాండర్డ్ టిమ్‌కెన్ ఆక్సిలులు. మూడు రకాల ఇంజనులు, వివిధ రకాల అవసరేషను పరిస్థితులలో సున్నితమైనదానికి పైపు స్టీరు ట్రాన్స్‌మిషన్. 330 mm (13") సింగిల్ డ్రై ప్లేటు రకపు క్లచ్‌డిస్క్. పెద్దపెద్ద టాక్కులను శబ్దకోడానికి ప్రత్యేకముగా విధానాంతరిసది. పెద్ద పాకిల్ ట్రాకెట్ ముందు స్ప్రింగ్ మీద నర్తిమైన విలువరల.

ఫార్గో

ప్రిమియర్ ఆటోమోబైల్స్ లిమిటెడ్. బొంబాయి వారి ఉత్పాదన

శ్రీ ఫార్గో ఫార్గో కొనడానికి రూ 27,000 లు లాభాలు మరియు రూ 37,000 లు బట్వాడాకు సుందరమ ఫైనాన్స్ మీకు పెట్టబడి పెడతారు ప్రతి మాసము ఈ ఫార్గోమీద వచ్చే లాభాలనుండి పై పొమ్మును 29 సులభమాసవారీ వాయిదాలలో చెల్లించండి. ఇన్‌వాయిసింగ్ చేయబడినదాకా 60 రోజుల తదువాత మొదటి చెల్లింపు మీకు ప్రారంభించవచ్చు.

టి. వి. సుంద్రం అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మదురై తిరువారూరు తిరుపత్తూరు తిరువేంద్రపురం తిరుచ్చిరాపల్లి తిరువళ్ళూరు . మదుక్కూరై పేరంబలూరు తిరువేంద్రపురం నాగర్‌కోయిల్ . పి. యస్. కృష్ణ అయ్యర్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ట్రిచూరు. సిపి ఆటోమోబైల్స్ లిమిటెడ్, క్యాలికట్. టి క్విలన్ ఆటోమోబైల్స్, క్విలన్ మహారంజన్ గంగూలీ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, హుండ్వేరి, సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు బెంగళూరు పీకింద్రాబాదు నెల్లూరు . గారపాటి గ్యారేజ్, విజయవాడ. శ్రీ వల్లభదాస్ కపుర్చియల్ సికింద్రాబాద్, కాకినాడ మరియు విశాఖపట్టణము టి యస్ ఆటోమోబైల్స్, నెల్లూరు మిలార్ పేర్స్ కో, అనంతపూరు & కర్నూలు. టి యస్ రమనాథ్ రెడ్డి, కడప. ఆస్క్యూర్స్ ఆటోమోబైల్స్, బళ్ళారి. పి. వి. పాయ్ & కో మంగళూరు & పెరర్కుంద

TVS

FWT-TVS-5.66